తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM కరీంనగర్ : fb.com/vaartha Digital

Published from Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 40 పేజీలు: 8+16 వెల: 6.50





బుధవారం పోర్టులూయిస్‌లో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ప్రధాన మోడీ సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకొంటున్న ఇరు దేశాల ప్రతినిధులు

# భారత్ సహకారం

>> ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ద్వీపకల్పదేశం మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకలకు మోడీ విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు. నేషనల్‌డే శుభాకాంక్షలు చెపుతూ ఈరోజు ఈదేశప్రజలమధ్య ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు మోడీ అన్నారు. రెండుదేశాలను కలిపేది హిందూమహాసముద్రమేకాదని, సంస్కృతి సాంప్రదాయాలుకూడా ఇరుదేశాలను కలుపుతున్నాయన్నారు. మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్య హోదాకు తీసుకెళ్లాలనిప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులామ్,తానునిర్ణయించామని మారిషస్‌లో కొత్తపార్లమెంటుభవనానికి భారత్ సాయం చేస్తుందన్నారు. పదేళ్లక్రితం సెక్యూరిటీ అండ్‌గ్రోత్‌ఫర్ ఆల్ ఇన్‌దిరీజియన్ మారిషస్‌నుంచే పునాదులు వేసామని, సాగర్‌పేరిట ఉన్న ఈ కార్యాచరణ ఈప్రాంత శ్రేయస్సు, స్థిరత్వంకోసం సాగర్‌విజన్‌తోముందుకొచ్చామని, గ్లోబల్ సౌత్ దేశాలకోసం మహాసాగర్ విజన్‌నుప్రకటిస్తున్నట్లు తెలిపారు. వాణిజ్యం, పరస్పర భద్రత అంశాలపై దానికింద పనిచేస్తామనిమోడీ తెలిపారు. ఈ ప్రాంతంలో చైనా తన ప్రభావాన్ని విస్తరించేందుకు చేస్తున్న ప్రయత్నాల క్రమంలోనే మహాసాగర్‌ప్రకటన వచ్చిందని అన్నారు. మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం మాట్లాడుతూ నేషనల్‌డే వేడుకల్లో భాగంగా ప్రధానిమోడీ మాదేశంలోపర్యటించడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఆయన రాక రెండుదేశాల బంధానికి నిదర్శనమని అన్నారు. ఇద్దరుప్రధానుల భేటీ అనంతరం ఈమేరకు సంయుక్తంగా మీడియాతోమాట్లాడారు. మీడియా మీట్ తర్వాత పోర్ట్‌లూయిస్‌లోని ఛాంప్ డి మార్స్‌వద్ద మారిషస్‌నేషనల్‌డే వేడుకల్లో మోడీ పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన పలువురు ప్రజలు జైశ్రీరామ్, భారత్‌మాతాకీజై అంటూ నినాదాలుచేసారు. ఈ కార్యక్రమాల్లో ఐఎన్‌ఎస్ ంఫాల్; నౌకాదళానికిచెందిన హెలికాప్టర్ నౌకాదళంప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మీ తీరు మారాలి!

>> అత్యంత కీలకమైనవని చెప్పారు.15 నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు.ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలని ఆదేశించారు. సభ్యులు ఖచ్చితంగా సభకు రావాల్సిందే,సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని చెప్పారు.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, విప్‌లపై సిఎం ఆగ్రహం**

సిఎల్పీ సమావేశానికి ముందు తన ఛాంబర్‌లో, పలువురు ఎమ్మెల్యేలు,ప్రభుత్వ విప్‌లు కలిసిన సందర్భంగా అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనలు చేస్తుంటే మీరేం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో వారు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తుంటే మీరు కనీసం స్పందించడం లేదు నోరు మెదపడం లేదు. ఇది సరైన పద్ధతి కాదని ఆసహనం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వ విప్‌లు పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. విప్‌లు పార్టీ ఎమ్మెల్యేలనంతా సమన్వయం చేసుకుని విపక్షాల తీరును అడ్డుకోవాలి కదా అని ప్రశ్నించారని సమాచారం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ అన్ని విషయాలు మాట్లాడాల్సిన అవసరం లేదు. తప్పకుండా ఒక్కో ఎమ్మెల్యే... ఒక్కో అంశంపై మాట్లాడాలని సూచించారు. కాగా, శాసనమండలిలో కూడా ప్రభుత్వ విప్‌లు మండలి నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా ఉండటం లేదని సిఎం రేవంత్‌రెడ్డికి సమాచారం అందింది.

# 27 దాకా అసెంబ్లీ

>> నేత అక్బరుద్దీన్ ఓవైసి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. బిఎసి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు మార్చి 27 వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సాగనున్నాయి. 27వ తేదీన ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ ఆమోదం ఉండనుంది. కాగా, 13వ తేదిన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరుగనుంది. 14న హోలి పండుగ కారణంగా అసెంబ్లీ సెలవు ఉండనుంది. 15వ తేదిన గవర్నర్ ప్రసంగంపై ధన్యావాద తీర్మానంపై చర్చ, ప్రభుత్వ సమాధానం ఉండనుంది. 16వ తేదీన అసెంబ్లీకి సెలవు ఉండనుంది. ఈనెల 17, 18వ తేదీలలో కులగణనపై చర్చ జరగనుంది. బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై సభ చర్చించనుంది. 19న బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆనవాయితీ ప్రకారం 20వ తేదీన అసెంబ్లీకి సెలవు ఉండనుంది. 21వ తేదీ నుంచి బడ్జెట్‌పై 22 వరకు చర్చ ఉండనుంది. 23న ఆదివారం కావడంతో అసెంబ్లీకి సెలవు ఉండనుంది. 24 నుంచి 27 వరకు అసెంబ్లీలో పద్దులపై చర్చ జరుగనుంది. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించేందుకు వీలైనన్ని ఎక్కువ రోజులు సభ నిర్వహించాలని విపక్షాలు కోరాయి. కృష్ణా జలాల హక్కు, రైతుల ఆత్మహత్యలు, రుణమాఫీ, రైతుభరోసా, స్థానిక సంస్థల నిధుల లేమి వంటి అంశాలే ప్రధాన ఎజెండాగా అసెంబ్లీ సమావేశాలు సాగనున్నాయి. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలుపిన తర్వాత కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పార్లమెంట్‌లో ఆమోదం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేయనుంది. బుధవారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగంపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రసంగంలో అన్ని అబద్ధాలు ఉన్నాయని ఆరోపించారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన అనంతరం సమావేశాలను గురువారం ఉదయం 10 గంటలకు వాయిదా వేశారు.

**శాసనమండలిలో పద్దులపై చర్చ లేదు**

బుధవారం మండలిలో బిఏసీ సమావేశం జరిగింది. మండలిలో కూడా 27 వరకు సమావేశాలు జరుగనున్నాయి. గురువారం (13వ తేదీ)నుంచి శాసన మండలిలో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. గవర్నర్ ప్రసంగంపై చర్చ సాగనుంది.15వ తేదీన కూడా గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగనుంది.16వ తేదీన శాసనమండలికి సెలవు ఉండనుంది. 17,18 తేదీలలో కులగణన,ఎస్సీ వర్గీకరణపై మండలిలోపై చర్చ జరుగనుంది. 19న మండలిలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 20వ తేదీ మండలికి సెలవు ఉండనుంది. 21,22 తేదీలలో బడ్జెట్‌పై చర్చ ఉండనుంది. పద్దులపై మండలిలో చర్చ లేనందున 23 నుంచి 26వ తేదీ వరకు మండలి సమావేశాలకు సెలవులు ఉండనున్నాయి. మండలిలో 27న ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ జరుగనుంది.

# హస్తినకు సిఎం

>> దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విషయం చర్చించేందుకు విదేశాంగశాఖ మంత్రితో సిఎం సమావేశం అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో పలువురు కీలక నిందితులు విదేశాల్లో తలదాచుకుంటుండగా... వారిని ఎలాగైనా స్వదేశానికి రప్పించి,శిక్ష పడేట్లు చేయాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. ఆయా దేశాల విదేశాంగ శాఖలతో మాట్లాడి నిందితులను ఇక్కడికి రప్పించాలని సిఎం రేవంత్‌రెడ్డి... కేంద్ర మంత్రి జయశంకర్‌కు విజ్ఞప్తి చేయనున్నారని సమాచారం.

# బిఎసికి కెసిఆర్ డుమ్మా..

>> సమావేశంకు బుధవారం మాజీ సిఎం కెసిఆర్ వచ్చారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించిన సమయంలో ఆయన సభలో ఉండటంతో విశేష వాతావరణం నెలకొంది. ఆయన పక్క సీట్లలో మండలి వైస్ ఛైర్మన్ బండ ప్రకాశ్ కూర్చున్నారు.బిఆర్ఎస్ అధికారం కోల్పోయాక ఐదవసారి అసెంబ్లీ సమావేశాలు జరుగుతోంది. ప్రతిపక్షనేతగా మూడే రోజులు అసెంబ్లీకి హాజరైనారు. మొదటి సారి ప్రమాణస్వీకార చేయడానికి,రెండోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు హాజరైనారు. ప్రస్తుతం బడ్జెట్ సెషన్ ఆరంభమైన తొలి రోజు గవర్నర్ ప్రసంగంకు హాజరైనారు. ప్రతిపక్షనేతగా బిఎసి సమావేశంకు హాజరుకావాల్సి ఉన్నప్పటికి రాకుండా పోవడంతో అధికార కాంగ్రెస్‌కు కెసిఆర్‌ను ప్రజల ముందు ఎండగట్టడానికి మరో అస్త్రం ఇచ్చి వెళ్లిపోయారు. కెసిఆర్‌కు ప్రత్యామ్నయంగా బిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ మంత్రులు హరీష్‌రావు,ప్రశాంతరెడ్డి బిఎసి సమావేశంకు హాజరయ్యారు. స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన బిఎసి సమావేశానికి ప్రభుత్వం తరుపున ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్ బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హాజరైనారు. కెసిఆర్ మిగితా సెషన్ మొత్తానికి గైర్హాజరవుతారని అప్పుడే కాంగ్రెస్ వర్గాలు ప్రచారం మొదలు పెట్టాయి.

# ఇంటర్ ప్రశ్నపత్రాలు తప్పుల తడక!

>> ప్రారంభమయ్యాయి. పరీక్షలు మార్చి 25 వరకు కొనసాగనున్నాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 4,88,448 మంది ఉండగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1532 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ బోర్డు నిర్వహిస్తున్న ఈ పరీక్షల్లో తప్పులను వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇంటర్ బోర్డు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను అమలు చేసింది. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశారు. ఈ చర్యలు అడ్మినిస్ట్రేషన్ పరంగా విద్యార్థులకు సురక్షితమైన పరీక్షా వాతావరణం అందించాలనే ఉద్దేశంతో చేపట్టినా,ప్రశ్నా పత్రాల్లో తప్పుల వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా మారింది.

## వారం - వర్జ్యం

తేది : 13-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల చతుర్దశి ఉ.10.37
పుబ్బ పూర్తి
వర్జ్యం మ.12.49-2.34
దు.ఉ.10.26-11.14, 2) మ.3.13-4.01
శుభసమయం : ఉ.7.50-8.30,
సా.3.50-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృషభం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**మిథునం:** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు జాగ్రత్త.

**కర్కాటకం :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై అధిగమిస్తారు.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సమర్థవంతంగా ఎదురుకొంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** పూర్వపు మిత్రులనుక లిసి కష్టసుఖాలను పంచుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**తుల :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వస్తువులు, వస్త్రాలుల కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ముఖ్యమైన పనులలో జాప్యం జరుగుతుంది.

**మీనం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

# రైతులే తెలంగాణ ఆత్మ

>> మా ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని ఆయన ప్రకటించారు. తెలంగాణ ఘనమైన సంస్కృతికి నిలయం అని గవర్నర్ కొనియాడు. .గద్దర్ అంజయ్య వంటి ఎందరో ప్రజల కోసం కృషి చేశారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నాం. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామని జిష్ణుదేవ్ వర్మ గుర్తుచేశారు. రైతులు, మహిళలు, యువతకు, అన్ని వర్గాల అభ్యున్నతికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాష్ట్రానికి రైతులే ఆత్మ, వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందన్నారు. రైతులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని గవర్నర్ చెప్పారు. దేశంలోనే అత్యధికంగా 260 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని గర్వంగా చెప్పారు. రెండులక్షల రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని వెల్లడించారు.ఆర్థిక భద్రత ఉండేలా రూ.20,616.89 కోట్లతో 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతులకు అందిస్తున్నామన్నారు. రైతు నేస్తం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12,000 ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కార్మిక కుటుంబాలకు సంవత్సరానికి 12వేల రూపాయలు సమకూరుస్తున్నదని వర్మ అన్నారు. 566 రైతు వేదికలను ఆడియోవిజువల్ మీడియా సమకూరుస్తూ ఏర్పాటు చేశామని గవర్నర్ చెప్పారు. ప్రజల ఆహార అలవాట్లకు అనుగుణంగా సన్నరకం వరిధాన్యం పండించే రైతును ప్రోత్సహించేందుకు క్వింటాల్ కు ఐదువందల బోనస్ చొప్పున 1206.44కోట్ల రైతులకు బోనస్ అందజేశామని గణాంకాలతో వివరించారు.రైతు సంక్షేమ కమీషన్ ఏర్పాటు తో వ్యవసారంగంను పటిష్టపరచడానికి చర్యలు చేపట్టామని తెలిపారు.


కృష్ణాజలాలలో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటాను పరిరక్షణకోసం కృష్ణాజలాల ట్రిబ్యునల్‌లో వాదన వినిపించామని భావితరాలకు నీటి వనరులను భద్రపరచడం మా నిబద్ధత అని గవర్నర్ అన్నారు. రాష్ట్రంలో గేమ్ ఛేంజర్ గా మహాలక్ష్మి ్మ పథకం నిలిచిందని అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. తెలంగాణ ఆర్టీసిలో



బుధవారం అసెంబ్లీ వద్ద గవర్నర్ జిష్ణుదేవ్‌ను ఆహ్వానిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్

149.63 కోట్ల పర్యాయాలు మహిళలు ఉచితంగా ప్రయాణంచేసి 5005.95 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని ఆయన వివరించారు.ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీ ద్వారా ప్రభుత్వం ఒక లక్ష కోట్ల ఆర్థిక సహాయ లక్ష్యంతో లక్షమంది మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారిస్తున్నదని ఆయన తెలిపారు.గృహాజ్యోతి పథకం కింద 200యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు.మహిళల చేతికి 1000 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్రాజెక్టుల నిర్వహణ ఇస్తున్నామని తెలిపారు. 43లక్షల కుటుంబాలకు రాష్ట్రంలో ఎల్‌పిజి గ్యాస్ రూ.500కు సరఫరా చేస్తున్నామని దీనికోసం రూ.433.2కోట్లు వ్యయం చేస్తున్నామని తెలిపారు. యువజన సాధికారత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటి ఏర్పాటు చేశామని అడ్వాన్స్‌డ్ టెక్నాలోజి సెంటర్లతో అత్యున్నత ప్రమాణాలతో శిక్షణ ఇస్తున్నామని అన్నారు.

రాజీవ్‌గాంధీ సివిల్‌స అభయహస్తం పథకం ప్రవేశపెట్టామని సివిల్ సర్వీసు ఆశావాహులకు లక్షరూపాయల ఆర్థిక సహాయం పొందుతాడని వివరించారు. ఏడాదిన్నరలోనే 55వేల మందిని ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించామని ఆయన వెల్లడించారు.కీడ్రల్లో గ్లోబల్ లీడర్‌గా రాష్ట్రాన్ని నిలిపేందుకు నా ప్రభుత్వం కట్టబడి ఉందని గవర్నర్ ఉద్ఘాటించారు.సమగ్ర కీడ్రా పాలసి తీసుకొచ్చామని 36 విభాగాలలో 2980 మంది పారా అథ్లెట్లతోపాటు 2.96 లక్షల మంది అథ్లెట్లు పాల్గొనడం జరిగిందని చెప్పారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీని ఏర్పాటుకు బిల్లు ఆమోదం పొందినదని తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచాం అని గవర్నర్ గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజిని రూ.10లక్షల వరకు పెంచామని వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించామని చెప్పారు. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని అన్నారు. 49,500 ఉద్యోగాలు కల్పించేలా దావోస్‌లో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులు. 7 మండలాలు, 56 గ్రామాలలోని 765 చ. కి.మీ.లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛహరిత విద్యుత్ సామర్థ్యం పెంపొందించాలని ఒక పాలసీని మా ప్రభుత్వం తీసుకొచ్చిందని సౌర,పవన,ఇంధన నిల్వలకోసం ఈ పాలసి దోహదపడుతోందని ఆయన తెలిపారు, 2029-30 నాటికి ఆరువేల ఇవి చార్జింగ్ స్టేషన్‌లు తెలంగాణలో ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు.పర్యవరణ హితంగా కాలుష్యరహిత ఇంధన వినియోగంలో తెలంగాణ అగ్రగామిగా ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. భూపరిపాలన బలోపేతం చేయడానికి రెవెన్యూవ్యవస్థను క్షేత్రస్థాయిలో పూర్వస్థితితో వ్యవస్థీకరణ చేస్తామని తెలిపారు.



చండీఘర్‌లో బుధవారం జరిగిన పంజాబ్ వర్సిటీ స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఇంకా గడపదాటని 'భూ భారతి'!

>> వస్తోంది.మరి కొంత మంది అక్రమార్కులు చట్టం అమల్లో జాప్యాన్ని ఆసరగా చేసుకొని అధికారులను మభ్యపెట్టి ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు ఉన్నట్లు, ఉన్నవి తప్పుడు రికార్డులను సృష్టిస్తూ లబ్ధిపొందుతన్నారు. ఉదాహరణకు సూర్యాపేట జిల్లాలోని మోతే మండంలో రికార్డులు ట్యాంపరింగ్ చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో విచారణ జరిపించిన కలెక్టరు వెంటనే ఇద్దరు ఆర్‌ఐలను లను స్పెండ్ చేశారు. అదే విధంగా మెదక్ మున్సిపల్ రెవెన్యూఇన్‌స్పెక్టర్ మ్యూటేషన్ కోసం రూ.12 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుపడ్డారు. మరో సంఘటనలో వారసులకు సంబంధించిభూ పంపకాలను చేయాల్సిందిగా అధికారులను కోరితే వారు అక్కడి భూమి ధరను పరగణలోకి తీసుకుంని అధికమొత్తంలో డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు సైతం వినపడుతున్నాయి.భూ భారతి చట్టం అమలు జాప్యం కావడంతో ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఇటు ప్రభుత్వానికి అటు, అధికారులకు చెడ్డ పేరు తీసుకు వస్తున్నాయి.

**విడుదల కాని మార్గదర్శకాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం తీసుకు వచ్చిన వెంటనే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేయాల్సి ఉండగా వాటిని నేటి వరకు విడుదల చేయలేదు.వాస్తవంగా మార్గదర్శకాలు లేకుండా చట్టాన్ని అమలు చేయడం సాధ్యం కాదు.వాటికి అనుగుణంగా సాఫ్ట్ వేర్‌లో తగిన మార్పులు చేయాలి. కానీ ఆదిశగా ప్రయత్నాలు జరుగడం లేదన్న ఆనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఉన్న వెబ్ సైట్‌నే వీరు సక్రమంగా నిర్వహించక పోవడంతో స్లాట్ బుకింగ్‌కు గంటల తరబడి వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదనిరైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.సమస్య పరిష్కారినికిదరఖాస్తు చేసుకోవడానికి వీలు పడడం లేదని,దీనిపై రైతులు రెవెన్యూ సిబ్బందిని ఏదైనా దరఖాస్తు పరిష్కరించమని అడిగితే కొత్త చట్టం వచ్చాక చేద్దామని సమాధానం చెప్పుతున్నారని రైతులు వాపోతున్నారు. కొత్త చట్టం అమలులోకి తీసుకు వచ్చే వరకు అన్ని యథాతథంగా కొనసాగుతాయని చెప్పారని కాని అమలు కావడం లేదని,రైతులు వాపోతున్నారు.కారణాలు ఏవైనా ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ తీసుకు రావడంలో ఆలస్యం అవుతున్నది. వాస్తవంగా ధరణి పోర్టల్ స్థానంలో భూ భారతి చట్టం, భూ భారతి పోర్టల్ అమలులోకి రావాలంటే మూడు రకాల పనులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని న్యాయనిపుణులు చెపుతున్నారు. ఇందులో మొదటగా వెను వెంటనే భూ భారతి నియమాలు, రూల్స్‌ను రూపొందించి అమలులోకి తీసుకు రావాలి. రూల్స్ అమలుకు తగిన విధంగా సాఫ్ట్ వేర్‌లో మార్పులు చేయాలి. భూ భారతి చట్టాన్ని ఏ తేదీ నుంచి అమలు చేస్తారో నోటిఫై చేయాలి. ఒక వైపు రూల్స్‌ను అమలులోకి తీసుకు రావడంతో పాటు కొత్త చట్టం అమలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని స్పష్టం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని,అప్పుడే రైతులకు ఇబ్బందులు కలుగకుండా భూమాత చట్టంలో సేవలు అందించడానికి వీలవుతుందని చెబుతున్నారు.

**సిద్ధం కాని భూ భారతి పోర్టల్ సర్వం**

భూ భారతి పోర్టల్ అమలుకు సర్వర్ సిద్ధం కాక పోవడంతో ఉన్నతాధికారులు చెబుతున్న విధంగా ఉగాది నాటికి కూడా ఈ భూ భారతి అమలు అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం భూమి రికార్డులు, క్రయ విక్రయాలన్నీ ధరణి పోర్టల్‌లోనే నడుస్తున్నట్లు తెలిసింది. దీంతో అసలు భూ భరాతిలో వచ్చిన మార్పు ఏమిటనేది రైతులకు తెలియని పరిస్థితి.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా ధరణి అక్రమాలపై పోరాటం చేసింది. ధరణిలో జరిగిన అక్రమాలే ఆయుధంగా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ప్రకటించింది. కానీ భూ భారతి చట్టం తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీకి ఏడాది దాటిన తరువాతే సాధ్యమైంది. చట్టం అయితే తీసుకొచ్చారు కానీ నేటికి ధరణి పోర్టల్‌నే అమలులో ఉంచారు.అయితే ధరణి చట్టం తీసుకొచ్చే నాటికి గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను, సర్వర్‌ను సిద్ధం చేసుకున్నది. ఆ తరువాతనే చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ధరణి చట్టం రావడానికి కొద్ది రోజుల ముందు రికార్డులన్నింటినీ ఫ్రీజ్ చేసింది. అయితే ధరణికి మందు కేంద్రప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్‌ఐసీ చేతిలో వెబ్‌సైట్ నిర్వహణ ఉండేది.రికార్డులు పక్కాగా ఉండేవి. కానీ గత ప్రభుత్వం ధరణిని తీసుకు వచ్చి వెబ్ సైట్ నిర్వహణను ఎన్‌ఐసీ నుంచి తీసి వేసి ప్రైవేట్ సంస్థ చేతికి అప్పగించింది. దీంతో ధరణిలో అనేక సమస్యలు వచ్చాయి. సమస్యల పరిష్కారానికి వేదిక లేకుండా పోవడంతో ధరణిలో భూమి రికార్డుల నిర్వహణ, సమస్యల పరిష్కారం అంతా గందరగోళంగా మారింది. ధరణి సమస్యలపైనే కాంగ్రెస్ ఫోకస్ చేసి ధరణి చట్టంతో భూములన్నీ కాజేశారని ఆరోపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది తరువాత భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చింది.

# నిరసనల హోరు

>> వినిపించింది. గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ బడ్జెట్ భవిష్యత్‌కోసం ప్రభుత్వ ప్రాధాన్యతల విజన్ అనగానే బిఆర్ఎస్ అభ్యర్థులు ఫాల్స్ అంటూ ముక్తకంఠంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ నోవిజన్ ఓన్లీ ట్వంటీ పర్సెంట్ అంటూ వ్యాఖ్యానించారు. అదే విధంగా దావోస్ వెళ్ళి 1,78,950 కోట్లపెట్టుబడులు తెచ్చామని గవర్నర్ పేర్కొనడంతో గత ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలే బయటికి పోతున్నాయని కెటిఆర్ వ్యాఖానించారు. గత సంవ్సరం దావోస్ వెళ్ళి 40వే కోట్లు పెట్టుబడులు తెచ్చామని అన్నారని నలుబై పైసుల రాలేదని విష్ణుదేవ్‌వర్మ ప్రసంగానికి రన్నింగ్ కామెంట్ కెటిఆర్‌నుంచి వెలువడింది. 55వేలజాబ్స్ఇచ్చామని కెడబ్ల్యుడిటి-2 తెలంగాణ వాటా సాధిస్తామని గవర్నర్ ప్రసంగంలో పేర్కొడంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పెద్దగొంతుతో కెసిఆర్ అంశాలే కొత్తగా మీరేం నోటిఫికేషన్ ఇచ్చారని గట్టిగా అరవడంతో తో ఒక దశలో హరీష్‌రావు తనస్థానం వదిలి వెనక్కి వెళ్ళి గవర్నర్ ప్రసంగంకు అడ్డుపడకుండా సంయమంన పాటించేలా బిఆర్ఎస్ ఉభయసభ అభ్యర్థులను నియంత్రించ ప్రయత్నంచేశారు. మహాలక్ష్మి పథం గేమ్‌చేంజరని గవర్నర్ అనగా ప్రతి గృహిణికి నెలకు రూ.2500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నలు బిఆర్ఎస్ సభ్యులు సునితా లక్ష్మారెడ్డి నుంచి మొదలు కొని పలువురుబిఆర్ఎస్ మహిళా సభ్యులు నిరసన గళం వినిపించారు. గవర్నర్ ప్రసంగంలో 58 ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సభ్యులు నిరసనలతో గొణుక్కున్నారు.

## కెసిఆర్ ఇచ్చింది అప్పులు.. తప్పులే!

>> పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతుల సమస్యను పరిష్కరించి, విద్యాశాఖను ప్రక్షాళన చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, ఎక్కడ లోపం ఉందో ఆలోచన చేసి, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని, భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరమని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం 11వేల కోట్లు కేటాయించామని, విద్యార్థి, నిరుద్యోగులలో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటుచేశామని తెలిపారు. క్రికెట్‌లో రాణించిన సిరాజ్ కోసం నిబంధనలు సడలించి, ఉద్యోగం ఇచ్చామని, బాక్సింగ్ లో రాణించిన నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని, పారాలింపిక్స్‌లో రాణించిన దీప్తి జివాంజీకి ఇంటి స్థలంతో పాటు ఉద్యోగం కూడా ఇచ్చామని గుర్తు చేశారు. కొంతమంది స్టేచర్, స్టేచర్ అని మాట్లాడుతున్నారని, స్టేచర్ ఉందని విర్రవీగిన వారు స్టేచర్ మీదకు వెళ్లారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మాకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమేనని, ప్రతి నెలా 6,500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులకే సరిపోతోందని అన్నారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారని, అబద్ధాలతో నేను రాష్ట్రాన్ని నడపనని, వాస్తవాలు మీతో పంచుకుని, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, శాంతకుమారి, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవార్డులు

>> వెల్లడించారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల పేరుతో 2024 సంవత్సరం నుంచి ప్రతి ఏటా అవార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గతంలో నంది అవార్డుల తరహాలోనే గద్దర్ అవార్డులు ఉంటాయని, అందులో చిన్న చిన్న మార్పులు చేసినట్లు దిల్ రాజు తెలిపారు. పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో ప్రత్యేక అవార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ అవార్డుల వేడుకలను ఏప్రిల్‌లో అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ 31 వరకు కూడా ఒక్కో ఉత్తమ చిత్రానికి గద్దర్ అవార్డులు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. తెలుగు చిత్రాలతోపాటు ఉర్దూ చిత్రాలకు కూడా ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అలాగే 2024కు సంబంధించి అన్ని కేటగిరిల్లోనూ అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కరీంనగర్

: fb.com/vaartha Digital

Published from Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 40 పేజీలు: 10+4 వెల: 6.50



కాల్పుల విరమణకు జెలెన్‌స్కీ అంగీకారం 7

బంగ్లా మాజీ ప్రధాని హసీనా ఆస్తులు సీజ్ 9


# రైతులే తెలంగాణ ఆత్మ

## అన్నదాతలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

- 'మహాలక్ష్మి' తో మహిళలకు రూ. 5006 కోట్లు ఆదా
- ఏడాదిన్నరలోనే 55 వేల మంది యువతకు ఉద్యోగాలు
- గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రం అగ్రగామి
- ఉభయ సభల ప్రసంగంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



బుధవారం అసెంబ్లీలో ఉభయ సభలనుద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** "కలలు కనండి, కలలు ఆలోచనులగా మారుతాయి, ఆ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి" డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ అన్నట్లు తెలంగాణ ప్రజల కలలను నా ప్రభుత్వం విశ్వసిస్తుంది, విజన్, సంకల్పం, కార్యచరణ ద్వారా ఆ కలలను వాస్తవాలుగా మర్చాడానికి ఈ బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణ అసెంబ్లీలో బుధవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. అసెంబ్లీకి చేరుకున్న గవర్నర్‌కు శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తూ >>2



అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగ ప్రతిని చదువుతున్న సిఎం రేవంత్ రెడ్డి



బుధవారం అసెంబ్లీహాలులో జరిగిన బిఏసి సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, డి.సిఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, ఎమ్మెల్యే హరీష్ రావు తదితరులు

# 27 దాకా అసెంబ్లీ

## 19న రాష్ట్ర బడ్జెట్ సమర్పణ

### 17, 18న వర్గీకరణ, కులగణనపై తీర్మానం

### 23 నుంచి 26 దాకా కౌన్సిల్‌కు సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి12:** మార్చి 27 వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని అసెంబ్లీ వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) నిర్ణయించింది. ఈనెల 19న రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగం తర్వాత బిఏసి జరిగింది. తెలంగాణ స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. మంత్రులు విపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీఆర్‌ఎస్ నుంచి హరీష్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి ఎంఐఎం ఎల్పీ >>2

## బిఏసికి కెసిఆర్ డుమ్మా.. అసెంబ్లీకి హాజరు

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ >>2



అసెంబ్లీలో కెసిఆర్



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సీఎల్పీ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో పిసిసి చీఫ్ మహేష్

# మీ తీరు మారాలి!

## చాలా మంది సీరియస్‌గా పనిచేయడంలేదు..

### మళ్లీ గెలిచేలా వ్యవహరించాలి..

### బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గొడవ చేస్తుంటే మీరు సైలెంట్‌టైతే ఎలా?

### సిఎల్‌పి సమావేశంలో విప్‌లు, ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకొన్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి12:** తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సీరియస్‌గా క్లాస్ తీసుకున్నారు. బుధవారం అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఇందులో కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై ఆయన అసహన వ్యక్తం చేశారు. 'చాలా మంది సీనియస్‌గా పనిచేయట్లేదు, ఒకసారి గెలవడం గొప్పకాదు, మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బిఆర్‌ఎస్ పట్ల సైలెంట్‌గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి అని సిఎం హితవు చెప్పారు.మీటింగ్ మధ్యలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సిఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్‌గా మాట్లాడుతుంటే అతనేంటి అలావెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్‌గా ఉంటే ఎలా.. మనం గెలవాలంటే చాలాసీరియస్‌గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు, ఇక నుంచి అందరూ షోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు,ఎమ్మెల్యేలతో సమావేశం అవుతా, వారితో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుంటా. అందరి పనితీరుపై చర్చిద్దాం' అని సీరియస్‌గా క్లాస్ తీసుకున్నారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సిఎం పలు సూచనలు చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవిరెండోపూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలు,ఈబడ్జెట్ సమావేశాలు >>2



బుధవారం పోర్టులూయిస్‌లో మారిషన్ అత్యున్నత పౌరపురస్కారాన్ని ప్రధాని మోడీకి అందజేస్తున్న ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం

## మారిషస్ కొత్త పార్లమెంటు నిర్మాణానికి భారత్ సహకారం

### ప్రధాని మోడీ హామీ

**పోర్టులూయిస్, మార్చి 12:** మారిషస్‌లో కొత్త పార్లమెంటు భవనానికి భారత్ సహకరిస్తుందని, ప్రజాస్వామ్యానికి తల్లితండి భారత్‌ఇుంచి మారిషస్‌కు కొత్తపార్లమెంటు భవనం కానుకగా భావిస్తున్నట్లు >>2

# కెసిఆర్ ఇచ్చింది అప్పులు.. తప్పులే!

## ప్రతినెలా రూ. 6,500 కోట్లు వాటికే ఆవిరి

### త్వరలో యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ స్కూళ్లు

### జూ.లెక్చరర్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మార్చి 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రవీంద్రభారతిలో కొత్తగా జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలో జూనియర్ లెక్చరర్స్‌గా నియమించబడిన అభ్యర్థులకు నియామక పత్రాలను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉద్యోగ నియామక పత్రాలు అందుకుంటున్న అందరికీ అభినందనలు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర క్రియాశీలకమైనదని, అయినప్పటికీ గత ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో చిత్తశుద్ధి చూపలేదని ఆరోపించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిరుద్యోగుల జీవితాలలో పన్నెండేళ్లు వృధా అయిందని, అందుకే ప్రజా ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పునాదిగా మారిన నిరుద్యోగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్న సంతృప్తి కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని, దేశ ఆర్థిక భవిష్యత్తు విద్యాశాఖతో ముడిపడి ఉందని, అటువంటి శాఖలో మీరంతా ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవటం గొప్ప విషయమని అన్నారు. ఎంతో కాలంగా >>2



బుధవారం హైదరాబాద్‌లో జూ. లెక్టరర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొన్నం తదితరులు



పైడి జయరాజ్, కాంతారావు పేరిట

# ప్రత్యేక అవార్డులు

## ఏప్రిల్‌లో ఘనంగా గద్దర్ సినీ అవార్డుల వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 12:** ఏప్రిల్ లో కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా గద్దర్ అవార్డుల వేడుకలను నిర్వహించబోతున్నట్లు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు వెల్లడించారు. గతంలో ఉన్న నంది అవార్డుల తరహాలోనే స్వల్ప మార్పులు చేసి గద్దర్ అవార్డుల విధి విధానాలు ఖరారు చేసినట్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగు చిత్రాలతోపాటు ఉర్దూ చిత్రాలకు కూడా గద్దర్ అవార్డుల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల వేడుకకు సర్వం సిద్ధమవుతున్నట్లు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ అవార్డులకు సంబంధించి ప్రముఖ దర్శకులు బి.నర్సింగరావు ఛైర్మన్‌గా విధివిధానాలు, అవార్డుల పేరు, లోగో రూపకల్పన జరిగిందని, వాటికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు దిల్ రాజు >>2

# నిరసనల హోరు

- గవర్నర్ ప్రసంగానికి పలుమార్లు అడ్డుతగిలిన బిఆర్‌ఎస్
- సభలో మౌనంగా ఉన్న కెసిఆర్
- వ్యూహాత్మకంగా వ్యవహరించిన కెటిఆర్, హరీష్

**హైదరాబాద్,మార్చి12,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో బుధవారం బిఆర్‌ఎస్ సభ్యుల నిరసనలతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం కొనసాగింది. బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ సభలో మౌనంగా కూర్చుని గవర్నర్ ప్రసంగమంతా విన్నారు. కాగా. హరీష్‌రావు, కెటిఆర్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. బిఆర్‌ఎస్ ఉభయసభ సభ్యులతో కెటిఆర్ నిరసన గళం వినిపించడానికి ప్రేరేపిస్తే... నిరసనగళం హద్దు మీరకుండా హరీష్‌రావు నియంత్రిస్తూ వచ్చారు. గవర్నర్ ప్రసంగం మధ్యలో పలుమార్లు హరీష్‌రావు వెనక్కి వచ్చి సభ్యులను వారిస్తూ నియంత్రించారు. కెటిఆర్ ట్వంటీ పర్సెంట్ మంత్రు లకు థర్టీ పర్సెంట్ అంటూ రన్నింగ్ కామెంటరీలతో బిఆర్‌ఎస్ ఉభయ సభ సభ్యుల నిరసనగళాలకు ఆజ్యం పోశారు. గవర్నర్ ప్రసంగంపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను తమ ప్రభుత్వం సాధించినట్లుగా గవర్నర్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పించడంపైనా మండిపడ్డారు. ప్రసంగంలో అన్నిఅబద్ధాలు ఉన్నాయనిఆరోపించారు. రాష్ట్రంలో రుణమాఫీ, రైతు భరోసా, వరికిరూ.500 బోనస్ ఇవ్వలేదని నినాదాలు చేశారు. సంపూర్ణ రుణమాఫీ చేయాలని, పంట బోనస్ ఇవ్వాలని పట్టుబట్టారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన మధ్యే గవర్నర్ ప్రసంగం కొనసాగింది.గవర్నర్ ప్రసంగం ఆరంభమైన ఏడవ నిమిషం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు ఒక్కొటి చెపుతున్నప్పుడు మధ్యలో ప్రతిపక్ష బిఆర్‌ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. రైతులకు రుణామాఫి చేశారని అనగానే హరీష్‌రావు, కెటిఆర్‌తో సహా సభ్యులు ఫాల్స్ అంటూ నిరసన వ్యక్తం చేశారు. 566రైతు వేదికలు నిర్మించామని, వరి ధాన్యంకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున రూ. 1,206.44కోట్ల బోనస్ రైతులకు ఇచ్చామని, రైతుకూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా, గవర్నర్ ప్రసంగంలో తెలుపడంతో నిరసన గళం బిఆర్‌ఎస్ సభ్యుల నుంచి >>2

# హస్తినకు సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి12:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లారు. గురువారం ఉదయం విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారు. కాగా, ప్రస్తుతం జైశంకర్ విదేశీ పర్యటనలో ఉండగా, బుధవారం రాత్రి ఢిల్లీకి చేరుకుంటారని సమాచారం. తెలంగాణలోనే కాకుండా >>2

## ఇంటర్ ప్రశ్నపత్రాలు

# తప్పుల తడాక!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి12:** తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతుండగా ప్రశ్న పత్రాల్లో తప్పుల పరంపర విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక ప్రశ్నపత్రంలో తప్పులు ఉండటంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇప్పటికే ఇంగ్లీష్, బోటనీ,మ్యాథ్స్ వంటి ముఖ్యమైన పేపర్లలో ప్రశ్నలతో తప్పులు బయటపడటంతో ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజునే ఇంగ్లీష్ ప్రశ్నపత్రంలో ఒక ప్రశ్నలో తప్పు ఉన్నట్లు గుర్తించారు. అయితే ఈ సమస్య ఇక్కడితో ఆగకుండా మరిన్ని సబ్జెక్టులకు విస్తరించింది. బుధవారం జరిగిన పరీక్షలో కూడా మూడు పేపర్లలో తప్పులుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివినప్పటికీ,ప్రశ్నపత్రాల్లో తప్పుల కారణంగా తాము అనుకున్న విధంగా సమాధానాలు ఇవ్వలేకపోతున్నామని చెబుతున్నారు. ఈ ఏడాది తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 5 నుంచి >>2

- వ్యవసాయ ప్రయోజనాలు కోల్పోతున్న రైతులు
- సిద్ధం కాని పోర్టల్
- ఉగాదికైనా మార్గదర్శకాలు వచ్చేనా?




## ఇంకా గడపదాటని

# 'భూ భారతి'!

**హైదరాబాద్, మార్చి11,ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మారినప్పుడల్లా విధానాలు మారుతున్నాయి.ధరణిలో మార్పులు తీసుకు వచ్చి అన్నదాతల కష్టాలు తీరుస్తామని చెప్పి సుమారు 15 నెలల దాటినా ఆ దిశగా ప్రయత్నాలు చేయక పోవడంతో ఇంత వరకు వారి కష్టాలు తీరలేదు. సమస్యలు పరిష్కారం కోసం రైతులు కార్యాలయాల చుట్టు కాళ్ళరిగేలా తిరుగుతున్నారు. కాని అధికారులు మాత్రం సమీక్షలు, సమావేశాలతో కాలంగడుపుతున్నారు. నూతనచట్టం ఎప్పుడు అమలవుతుందో.. తమ కష్టాలు ఎప్పుడు తీరుతాయో అని వారు ఎదురు చూస్తున్నారు.గత డిసెంబర్ 18వ తేదీన అసెంబ్లీలో, 20వ తేదీన మండలిలో ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లును కారణం ఏదైనప్పటికి ప్రభుత్వం డిసెంబర్ 31వ తేదీన గవర్నర్‌కు పంపింది. అసెంబ్లీ ఉభయ సభలు ఆమోదించిన బిల్లును పరిశీలించిన గవర్నర్ 2025 జనవరి 9వ తేదీన ఆమోదించి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఆ తరువాత గెజిట్ విడుదలైంది. ఇది జరిగి మూడు నెలలు అవుతున్నా ఇంత వరకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయలేక పోయింది. సంక్రాంతి నాటికి భూభారతి అందుబుటులోకి తెస్తామని ఒకసారి, త్వరలో అమలు చేస్తామని మరోసారి,ఉగాది నాటికి అమలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వ పెద్దలు కేవలం సమీక్షా, సమావేశాలు, ప్రకటనలతోనే కాలంవెల్ల బుచ్చుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.ఈ చట్టం అమలు జాప్యం కావడంతో రైతులు వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలను పొందలేక పోతున్నారు. అంతే కాకుండా కొంత మంది రైతులు తమరికార్డులను సరిద్దికునేందుకు రెవెన్యూ కార్యాలయాల చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ప్రయోజనం లేక పోవడంతో సంబంధిత అధికారులకు ఎంతో కొంత ముట్ట చెప్పి పనులు చక్కబెట్టుకోవాల్సి వస్తోంది.దీంతో రెవెన్యూలో డబ్బులు లేనిదే పనులు జరగవనే అప్రతిష్టను మూట కట్టుకోవాల్సి >>2

వార్త

స్వల్ప విషయాలే మనల్ని చికాకుపరచి బాధ పెట్టేవి. ఏనుగుని తప్పించుకోగలం గాని దోమను ఏం చేయగలుగుతాం.

-హౌస్‌మాన్

# మార్కెట్ మాయాజాలం నుంచి బయటపడలేమా?

*రాష్ట్రంలో సాంకేతిక విప్లవం లేదు. ఇకపోతే మధ్య తరగతి కూడా జీవన సంక్షోభంలో వుంది. భారతదేశ వ్యాప్తంగా వున్న కార్పొరేట్ విధానాలే రెండు తెలుగు రాష్ట్రాల మీద బలంగా పడిందని విశ్లేషకులు ఇలా అంటున్నారు. దేశంలోని 70శాతం సంపద అంతా కార్పొరేట్ల చేతుల్లోనే ఉంది. దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గాలంటే వ్యక్తిగత పన్నులకంటే కార్పొరేట్లు చెల్లించే పన్నులు అధికంగా ఉండాలి. కాని పన్నుల్లో కార్పొ రేట్ల భాగస్వామ్యం కేవలం 30శాతం మాత్రమే. మిగిలిన 70శాతం టాక్స్ సాధారణ, మధ్యతరగతి ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. వ్యక్తిగత పన్నుల వసూళ్లు 19 శాతం పెరిగితే కార్పొరేట్ పన్ను వసూళ్లు 7శాతమే పెరిగాయి. ఇందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలే.*



డా॥కత్తి పద్మారావు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి 28.2.2025న అసెంబ్లీలో 3,22,359,33 కోట్లతో బృహత్తరమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో మూలధన వసూళ్లు 1,0438280 కాగా, రెవెన్యూ వసూళ్లు 2,17,976,53, రెవెన్యూ వ్యయం 2,516:5గానూ పెంచారు. రెవెన్యూ లోటును 33,185,97, ద్రవ్యలోటు 79,926,90గా ఇలా ప్రకటించారు. ఇకపోతే రాష్ట్రబడ్జెట్ రూ.3లక్షలకోట్ల మార్కును దాటడం ఇదే మొదటిసారి. రూ.48,341 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖమంత్రి కె. అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమప్రాధాన్యమిస్తూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు బడ్జెట్లో విస్తృత కసరత్తు చేశారు. వైకాపా ప్రభుత్వ అస్తవ్యస్థ ఆర్థిక విధానాల వల్ల ఏర్పడిన సవాళ్లు ఇబ్బందులు అడుగడుగునా అడ్డుతగులుతున్నా వాటిని అధిగమిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి బాటలువేశారు. ఈ కేటాయింపుల్లో బి.సి.ల సంక్షేమానికి 23,260 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖకి 13862 కోట్లు. పాఠశాల విద్యకి 31,806 కోట్లు. ఇంధనశాఖకి 13,600 కోట్లు. వ్యవసాయానికి 11,636 కోట్లు. ఆరోగ్యానికి 19,265 కోట్లు. సాంఘిక సంక్షేమానికి 10,909 కోట్లు, రవాణా శాఖకి 8,785 కోట్లు. జల వనరులకు 18,020 కోట్లు. నిజానికి ఈ అంకెలు ప్రభుత్వం ప్రకటించినవి ఎక్కువగా గాలిలో మేడలు కడుతున్నాయి. ఈ బడ్జెట్లు కార్పొరేట్ సంస్కరణలకు మాత్రం పెద్దపీట వేశారు. కూటమి వచ్చింది లగాయత స్వర్ణాంధ్ర విజన్2047ను భుజానికెత్తుకుంది. మోడీ ప్రభుత్వ వికసిత భారత్‌కు ఇది నకలు. బిజెపి ప్రవచించే వికాసం అదానీ, అంబానీలకేనన్నది బహిరంగ రహస్యం. అదే బాటన నడుస్తామని కంకణం కట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వంలో లాభపడేది కార్పొరేట్లేనని బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. విజన్ 2047 సాధనకు ఎంచుకున్న పి4తో సహా విధానాలన్నీ ప్రైవేటు కార్పొరేట్ల మేలు కోసమేనని పంటల ధరల స్థిరీకరణ నిధి రూ.300కోట్లు మాత్రమే కేటాయించి, వయబిలిటీ గ్యాప్ ఫండ్కు బడ్జెట్లో ప్రభుత్వం 2 వేల కోట్లు ప్రతిపాదించడంతోనే తెలిసిపోతుంది. బడ్జెట్ అనగానే ప్రజలు ఎంతో ఆశిస్తారు. ముఖ్యంగా స్త్రీలు వారు ఆంధ్రదేశంలో ఉచిత బస్సుసౌకర్యం కోసం ఎదురు చూస్తున్నారు. అటు తెలంగాణలోను ఇటు కర్ణాటకలోను స్త్రీలకు ఉచిత బస్సుసౌకర్యం వుంది. ఆంధ్రప్రదేశ్లో కూలీకెళ్ళే స్త్రీలు ఎంతోమంది ఆటోల్లో కుక్కబడి యాక్సిడెంట్స్ జరిగి మరణిస్తున్నారు. ఉచిత బస్సుసౌకర్యం వుంటే ఊర్లో పనుల్లేవు కాబట్టి వారు ఇతర ఊర్లు ఎక్కువ వెళుతున్నారు. ఇక తమ పిల్లల్ని చదివించుకోవటానికి తల్లి దీవెన మీద ఎక్కువగా ఆశ కలిగి చూస్తున్నారు. అటువైపు కూడా కేటాయింపులే కాని భరోసా కనబడలేదు. ప్రభుత్వం ఎక్కువగా ఈ బడ్జెట్‌ను పూర్తిచేయడానికి పన్నులు పెంచటం మీద ఆధారపడుతుంది. ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టడంలో ఎక్కువ ఆలోచిస్తుంది. ప్రజల్ని త్రాగుడులో ముంచి 27 వేల కోట్లు సంపాదిస్తున్నామని చెపుతున్నారు. దానివల్ల కుటుంబ వ్యవస్థ భగ్నమైవుంటుంది. నిజంగా గంజాయి హైస్కూల్ దశకు వెళ్లడం వేలమంది గంజాయికి బానిసలవడం సమాజాన్ని విస్తూగోలుపుతుంది. నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారు. స్త్రీలు భూమి కొనుగోలు పథకం కోసం ఎదురు చూస్తున్నారు. ఇదివరకు ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా భూమిని పంచారు. ఇప్పుడు బడ్జెట్లో ఆ కేటాయింపులే లేవు. ఇకపోతే ప్రభుత్వం 33,000 కోట్ల రెవెన్యూ లోటును 79000 కోట్ల ద్రవ్యలోటును పూడ్చుకోవడానికి రిజిస్ట్రే షన్స్ రేట్లు భారీ గా పెంచేసారు. ఇకపోతే బడ్జెట్లో సామాజిక స్పృహ మానవతా స్ఫూర్తి, కరుణభావం, జీవన వ్యవస్థల అభివృద్ధిలకు సంబంధించిన ప్రణాళిక లేదు.




స్త్రీల వ్యాపా రాలు పెంచుకోవాలనే దృష్టితో తినుబండారాలు, వస్త్రాలు, వస్తువులు అమ్మేవారి సంఖ్య పెరిగింది. వారికి ఇదివరకు ఆసరా వుండేది, ఇప్పుడైతే ఏమీ లేవు, స్త్రీలుకేవలం నాట్లు, కోతలు, కలుపులు, మిరపకాయలు వలపటం, పత్తి తీయ డం వంటి పనుల మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. కుటీర పరిశ్రమలు లేక వస్తు సృష్టి ఆంధ్రదేశంలో తగ్గిపో యింది. పిల్లలు ఆడుకునే బొమ్మలు కూడా చైనావి కొను క్కుంటున్నారు. రాష్ట్రంలో సాంకేతిక విప్లవం లేదు. ఇక పోతే మధ్య తరగతి కూడా జీవన సంక్షోభంలో వుంది. భారతదేశ వ్యాప్తంగా వున్న కార్పొరేట్ విధానాలే రెండు తెలుగు రాష్ట్రాల మీద బలంగా పడిందని విశ్లేషకులు ఇలా అంటున్నారు. దేశంలోని70శాతం సంపద అంతా కార్పొరేట్ల చేతుల్లోనే ఉంది. దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గాలంటే వ్యక్తిగత పన్నులకంటే కార్పొరేట్లు చెల్లించే పన్నులు అధి కంగా ఉండాలి. కాని పన్నుల్లో కార్పొరేట్ల భాగస్వామ్యం కేవలం 30శాతం మాత్రమే. మిగిలిన 70శాతం టాక్స్ సాధారణ, మధ్యతరగతి ప్రజల నుంచి వసూలు చేస్తు న్నారు. వ్యక్తిగత పన్నుల వసూళ్లు 19 శాతం పెరిగితే కార్పొరేట్ పన్ను వసూళ్లు 7శాతమే పెరిగాయి. ఇందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అను కూల విధానాలే. ఉదాహరణకు 2019 సెప్టెంబర్‌లో కార్పొరేట్ పన్నును 30శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. కార్పొరేట్లు తాము చట్టబద్ధంగా మినహాయింపు పొందిన పన్ను మొత్తాన్ని పెట్టుబడులు పెడతారని, ఉద్యోగాలు కల్పిస్తారని ప్రభుత్వం ఆశించింది. కాని అది జరగలేదు సరికదా వారు తమ ఖజానాలు నింపుకున్నారు. గత దశాబ్దంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం రీత్యా మధ్యతరగతి ఆదాయాలు పెరగలేదు. చౌకబారుగా ప్రభుత్వ రంగ సంస్థలను వారికి అమ్మడమో, లీజుకు ఇవ్వడమో చేశారు. అధిక ధరలతో మధ్యతరగతి, సామాన్యులు పూర్తిగా ఆర్థికంగా దివాలా తీశారు. రూ.కోటి యాభై లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు మన దేశంనుంచి ఇటీవల ఉపసంహరించుకున్నారు. గడిచిన మూడు నెలల్లో రూ.70,000 కోట్ల విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగ్గొట్టిన కార్పొరేట్ సంపన్నులను ప్రభుత్వం ఏమీ చేయడం లేదనే ఒక అభిప్రాయం ప్రజలందరిలో నెలకొనిఉన్నది. ముఖ్యంగా వృత్తులు దెబ్బతిన్నాయి. గేదెలు మేపుకుందామంటే ఎక్కడ పచ్చిక బీళ్లు లేవు. క్షీరవిప్లవం బాగా దెబ్బతింది. స్మశానం స్థలం లేక పూడ్చిన వారిమీదే మళ్లీ పూడుస్తున్నారు. బి.సి.ల్లో చాలా కులాల్లో ఆడపిల్లల్ని ఎక్కువగా చదివించలేక బాల్య వివాహాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లో తెలుగుభాషకు 10 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇంతవరకు తెలుగు అకాడమికి, సొంత ప్రెస్ లేదు,సొంత ప్రింటింగ్ లేదు. తెలుగు భాషాభివృద్ధికి కేటాయింపులు లేవు. కూరగాయలు పండించటానికి స్థలం లేక మురుగుకాలవల్లో పండిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. దానివల్ల గ్రామాల్లో పనిలేక గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. కర్నూలు జిల్లా అయితే 50శాతం ప్రజలు వలసబాట పట్టారు. భారతదేశంలోనే అనేక నదులు కూడా మూఢాచారాల వలన మురికి కూపాలు అవుతున్నాయి. కొన్ని నదుల్లోని నీళ్ళు స్నానానికే పనికిరాని పరిస్థితికి వచ్చాయి. నిజానికి ప్రకృతి వైపరీత్యం పర్యావరణ విధ్వంసం దళితుల్లో, గిరిజనుల్లో జీవన సంక్షోభానికి కారణమవుతుందని సామాజిక విశ్లేషకులు ఇలా చెపుతున్నారు. మన దేశంలో సంభవిస్తోన్న పర్యావరణ దుర్వినియోగం, ధ్వంసాన్ని అర్థం చేసుకునేందుకు నాలుగు కీలక అంశాలున్నాయి.మొదటిది పర్యావరణ వినాశనాలలో వేటికీ వాతావరణ మార్పుతో సంబంధం లేదు. అసంబద్ధంగా రూపొందించి, అమలు పరుస్తున్న ఆర్థికవిధానాల ఫలితాలే ఆ విధ్వంసాలు. అనియంత్రిత మైనింగ్ కార్యకలాపాలు, విచక్షణారహితంగా పర్యాటక కేంద్రాల పెరుగుదల, అధ్వాన్న రహదారులు తరచు కొండచరియలు విరిగి పడడానికి కారణమవుతున్నాయి. మూడోది కాలుష్యం, పర్యావరణ ధ్వంసం కారణంగా కష్టనష్టాలను ప్రధానంగా ఎదుర్కొంటున్నది పేద ప్రజలే.మొత్తం ప్రజానీకం శ్రేయస్సుకు, వ్యక్తి శ్రేయస్సుకు పార్లమెంటరీ ప్రభుత్వమే ఉత్తమమైనదని ప్రణాళిక ప్రతిపాదించింది. పాలకులకు అంబేద్కర్ పాలనా సూత్రాలే పునర్జీవన సూత్రాలు ఆ మార్గంలో నడుద్దాం.

## చట్టంతోనైనా ఆట కట్టేనా!

నాటికి తీసికట్టు నాగం భొట్లు' అన్న చందాన దేశంలోబహుళ అంతస్తుల లిఫ్టులో చిక్కుకుని మృతిచెందిన సంఘటనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా ముంబయి,హైదరాబాద్, కలకత్తా, ఢిల్లీ, థానే, పూనే వంటి మహానగరాల్లో లిఫ్టులు కూలిన ప్రమాదాల్లో చనిపోయిన ఉదంతాలు నమోదవ్వాయి. బోరుబావిలో పడిపోయిన పసివాడిని బయటికి తీయడం ఎంత కష్టమో, ఎలివేటర్ల మధ్యలో చిక్కుకుని విలవిలలాడుతున్న వారిని ప్రాణాలతో గట్టెంకించడమూ అంతేకష్టం. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రెండు దుర్ఘటనల్లో ఎలివేటర్ల మధ్య కూరుకుపోయిన వారి ప్రాణాలను కూడా కాపాడలేకపోయిన వ్యవస్థ మనది. ఈ ప్రమాదాల స్థాయి అలాంటిది. స్వల్పంగా లిఫ్టుల్లో పనితీరు, నాణ్యత లేమి, నాసిరకం భాగాల వినియోగం వంటి అంశాలను ప్రధాన కారణంగా చెప్పుకుంటున్నా మానవ తప్పిదాల స్థాయి కూడా అంతే స్థాయిలో గమనించవచ్చు. తాజాగా సోమవారం రాత్రి తెలంగాణలోని సిరిసిల్ల కొత్త బస్టాండ్ వద్ద అపార్ట్మెంట్ లిఫ్ట్ డోర్ లాగానే ఓపెన్ కావడంతో మూడో అంతస్తులో ఉన్న గంగారం లిఫ్ట్ వచ్చింది అని భావించి అందులో ఎక్కడంతో 3వ అంతస్తు నుంచి గ్రౌండ్‌ఫ్లోర్‌కి పడిపోయారు. చికిత్సకు స్పందించలేదు. ఇంతకుముందు ఆరేళ్ల బాలుడు ఎలివేటర్ షాఫ్ట్‌కు గోడకూ మధ్య ఇరుక్కుపోయి మరణించాడు. ఈ రెండు సందర్భాల్లోనూ ప్రమాదం జరిగిన తీరు హృదయ విదారకం. రెండు రోజుల క్రితం ఒక స్కూలు లిఫ్టులో 13మంది ఎక్కగా బరువు ఎక్కువై వైర్ తెగి లిఫ్ట్ కిందకు పడిపోయి అందులో ఆరుగురికి గాయాలు తగిలాయి. తరచూ జరుగుతున్న లిఫ్ట్ ప్రమాదాలు నిర్వహణ లోపాల వల్లనే అని తెలిసినా వాటిపై ఏ ప్రభుత్వ శాఖా పర్యవేక్షణ చేయలేకపోతోంది. తెలంగాణ ఎలివేటర్స్, ఎస్కలేటర్స్ అసోసియేషన్ లెక్కల ప్రకారం ప్రస్తుతమున్న లిఫ్టులలో 20 శాతం మాత్రమే బిఐఎస్ ప్రమాణాలను పాటించి నిర్మితమైనవని చెప్పాలి. తెలుగు రాష్ట్రాల్లోనూ లిఫ్ట్‌ల విషయంలో ప్రత్యేక అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంధన శాఖ ప్రతిపాదించిన ముసాయిదా చట్టం చట్టరూపం కాలేదు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ లిఫ్ట్‌ఆక్ట్ 2015 రూపొందించు కున్నా ఆ చట్టం అటకెక్కింది. ఎవరికీ దానిపై స్పష్టత లేదు. ఇప్పుడు తాజాగా జరుగుతున్న లిఫ్ట్‌ల ప్రమాదాలను, కారణాలను అధ్యయనం చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025ను అందుబాటులోకి తేవాలని ఆ ప్రభుత్వం యోచిస్తోంది. లిఫ్టు, ఎస్కలేటర్లతో కొన్ని సందర్భాల్లో ఎదురవుతున్న అనర్థాలను దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించేలా నిబంధనలు అమలు చేయాలనే యోచనలో ఉంది. విస్తరిస్తున్న పట్టణీకరణతోపాటు వేగంగా నిర్మాణమవుతున్న బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025ను రూపొందించారు. కొత్త బిల్లు చట్ట రూపం దాల్చితే లిఫ్టులు, ఎస్కలేటర్ల ప్రమాదాలను చాలా వరకు కట్టడి చేయవచ్చు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎస్కలేటర్ల బిల్లును 2024 లోనే తీసుకొచ్చింది. దానిని అనుసరించి వారు లేరు. పైగా అవేవీ అరుదైన ఘటనలుగా ప్రభుత్వాలు కొట్టి పడేయడం వల్లనే, ఇలాంటి ప్రమాదాలను అరికట్టలేకపోతున్నారు. ఇలాంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నగరాల్లో వాటివల్ల సంబంధించి అవగాహన చట్టాలున్నా వాటిని పట్టించుకునేవారు లేరు. అమలు జరిపే వారులేరు. తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, హర్యానా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో లిఫ్టులు రక్షణకు సంబంధించి ప్రత్యేక చట్టాలున్నాయి. దేశంలోని 15 రాష్ట్రాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్ల చట్టాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. అలా అని ఆయా రాష్ట్రాల్లో ఎలివేటర్‌కు సంబంధించిన ప్రమాదాలు నిలిచిపోయాయని చెప్పలేం. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాన్ని పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు బిల్లు 2025ను రూపొందించి చట్టసభల్లో ప్రవేశపెట్టినట్లు సంబంధిత మంత్రి చెప్పారు. విస్తృత ప్రజా ప్రయోజనాలతో పాటు అతి ముఖ్యమైన పౌరుల భద్రత దృష్ట్యా బిల్లును చట్ట రూపంలోకి తీసుకొచ్చి అమలు చేయడానికి సిద్ధపడుతోంది. అమలులో విధి విధానాలను స్పష్టంగా పేర్కొంటే తప్ప అధికారులు ముందుకు అడుగు వేయలేరు. ముంబైలో 2023లో జరిగిన లిఫ్ట్ ప్రమాదం తర్వాత ఇకపై ప్రతి 20 ఏళ్లకు ఎలివేటర్లు సమూలంగా మార్పించాలని బిఐఎస్ ప్రమాణాలు కలిగిన లిఫ్ట్‌లనే ఏర్పాటు చేసుకునేటట్లు భవన, అపార్టుమెంటుల యాజమాన్యాన్ని ఆదేశించాలని నిర్ణయించింది. కానీ మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసినవి కూడా ఇంకా మనుగడలోనే ఉన్నాయి. అందుకే దుర్ఘటన జరిగాక కానీ ప్రభుత్వాలు మేల్కొన్న లేకపోతున్నాయి. అసలు సమస్య ఇక్కడే వస్తోంది. తెలంగాణ ప్రధాన పట్టణాలలో అంతకంతకూ బహుళ అంతస్తుల భవనాలు పెరిగిపోతున్న నేపథ్యంలో తప్పనిసరిగా ఎలివేటర్‌ల భద్రత, నిర్వహణకు సంబంధించి అనుమతులు, అజమాయిషీ వంటి అన్ని అంశాలపై సమగ్ర చట్టం తేవాల్సిన అవసరముంది.

సంబంధి కాకపోయినప్పటికీ ఎవరు మిత్ర భావంతో మసలుతున్నాడో అతడే బంధువు. అతడే మిత్రుడు. అతడే గతి, అతడే ఆశ్రయం.




గోల్డ్‌స్మిత్

అంధుని చేతికి ఆసరాగా ఊతకర్ర ఎంత అవసరమో ఆపదలో ఉన్న వారికి ధైర్యం అంత అవసరం.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### చెక్ డ్యాంల మరమ్మతులు చేపట్టాలి!

గతవైకాపా పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెక్ డ్యాంలు ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక పూర్తిగా శిధిలం అయిపోయాయి.ఫలితంగా భూగర్భజలాలు అడుగంటిపోయాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో చెక్ డ్యాంలు శిధిలమై, నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోవడంతో వన్య ప్రాణులు జనావాస ప్రాంతాల్లోకి చొచ్చుకురావడం చూస్తున్నాం! రాష్ట్రప్రభుత్వం తక్షణం ఉపాధిహామీ పథకం నిధులతో చెక్ డ్యాంల పునరుద్ధరణ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ క్రింద దాదాపు ఏడు వందల అరవై కోట్లరూపాయలు ఖర్చుపెట్టకుంటే ఈ మాసాంతానికి మురిగిపోయే పరిస్థితి ఉంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై తక్షణం దృష్టిపెట్టాలి. ఈ నిధులను చెక్‌డ్యామ్‌ల మరమ్మత్తులకు, నిర్మాణానికి వినియోగించితే ఎన్నో విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### జమిలి ఎన్నికలు?

నేడు జాతీయ స్థాయిలో జమిలి ఎన్నికలు అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల సంస్కరణలను చేపట్టడం చేతకాని పాలకులు, జమిలిగురించి దూకుడుగా ముందుకుపోవాలనిచెప్పటంసరికాదు. 75సంవత్సరాలుగా ప్రజాస్వామ్యం అమలు ఆటుపోట్లకు గురవుతున్నది. అవినీతి వంద శాతం ప్రబలిన దశను సరిచేయలేని అసమర్థత అన్ని పార్టీల్లోనూ నెలకొంది. న్యాయవ్యవస్థ కోట్లకేసులను పరిష్కరించలేకపోయింది. రక్షణ వ్యవస్థ ప్రజలను, సరిహద్దులను రక్షించలేని స్థితిలోఉంది. సత్వరసమస్యలు రైతుకు స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు చేయడం,ఎన్నికల సంస్కరణలు, న్యాయవ్యవస్థ ప్రక్షాళనలు మాత్రమే. జమిలి ఎన్నికలు కాదు.

-డా॥రావెళ్ల వెంకట రామారావు, ఖమ్మం

### సురక్షితమైన నీటిని అందించాలి

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు పౌష్టికాహారమైన భోజనాన్నిఅందించాలనేలక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు.అలాగే విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందజే సేందుకు నాడునేడు పథకంకింద శుద్ధజలం ప్లాంట్లు. అవి మరమ్మతులకు గురవుతున్నాయి.

-సి. చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

### అర్బన్ నక్సలైట్ల ప్రవేశం

అడవుల్లో సంచరించే నక్సలైట్లు అంతరించి పోతుంటే జనారణ్యాలలో వారు అవతరిస్తున్నారని సాక్షాత్తూ ప్రధాన మంత్రి మోడి గారే ఈ మధ్య రహస్యాన్ని బయట పెట్టారు. వీరిని అర్బన్ నక్సలైట్లని నామకరణం కూడా చేసేసారు. వీరిపాత్ర ఎంతో ప్రజలకు కూడా తెలియ పరిస్తే బాగుంటుది. ప్రజలకు జ్ఞానోదయం కూడా కలుగుతుంది. ఈతరహ నక్సలైట్లు ప్రజలను ప్రభుత్వం మీదకు చీటికిమాటికి వెళ్లగొట్టి అరాచకం సృష్టించేటట్లు చేయాలా? వీరికి తుపాకులు, ఇతర మారణాయుధాలు సరఫరా చేస్తారా. జీవితాలు దుర్భరంగా గడుస్తున్నాయి. రోజంతా వళ్ళ హూనం చేసుకుంటే తప్ప రోజు గడవడం లేదు. రోజూ వార్తలను వినేవారికి, చదివేవారికి ఈ కొత్త తత్వం బోధపడటం లేదు. ప్రశాంత జీవితం గడుపుదామనే వారి అంతరంగాల్లోకి అనవసరపు కామెంట్లు చేయవద్దు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అభివృద్ధి ప్రణాళిక అవసరం

కేంద్రం డీలిమిటేషన్ మీద చాలా తొందరలో అడుగులు తడబడకూడదు. అయితే ఒకే ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి కాముక ప్రణాళిక అమలుచేయాలి అని కేంద్రం ఉవ్విళ్లూరుతున్నట్టు ఉంది. ఇది దేశ సమగ్రాభివృద్ధికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. జానాభా అనేది దేశానికి అవసరమే కానీ అదే సర్వస్వంకాదు. మరోవైపు ఆ జానాభాను ఉపయోగించి సాధించిన సామాజిక ఆర్థిక అభివృద్ధిని కూడా గణించాలి. ఎక్కువ మంది ఎంపీలు ఉన్నప్పటికీ ఉత్తరప్రదేశ్, బీహార్‌లాంటి రాష్ట్రాలు అనుసరించిన ప్రణాళికల తప్పులు తడక వల్ల అభివృద్ధిని సాధించలేకపోయాయి. అది ఆరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ఫలితం అయితే జానాభా ఆధారంగా మాత్రమే చేస్తే రాజకీయ అసమానతలకు దారితీసే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

### చీటింగ్ కేసులు

గ్రామాలలో రోజురోజుకు అమాయక ప్రజలను మోసం చేసే నాయకులను పోలీసులుగుర్తించి తగిన కఠినమైనశిక్షలు విధించాలి. ఉద్యోగాలు ఇప్పిస్తామని అప్పుగా తీసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వడంలో చాలామంది ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బాధలుపెడుతున్నారు. బాండ్ పేపర్లురాసి ఇచ్చి కూడా మోసం చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తేపట్టించుకోవడం లేదు. వీరిపై పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలి.

-రాపాక, రవీందర్,జనగాం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విద్యారంగాన్ని గాడిలో పెట్టలేరా?

చిట్టెడ్డి కృష్ణారెడ్డి

తెలంగాణ పోరాటం ఉధృతంగా కొనసాగినప్పటినుంచి, నేటి వరకు విద్యారంగం అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకొని, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. 2014 నుంచి2024 వరకు రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 7 శాతం నుంచి 8 శాతం మధ్యలో మాత్రమే నిధుల కేటాయింపు జరుగుతుంది. ఉచిత అల్పాహారం (23లక్షల విద్యార్థులకు),మధ్యాహ్న భోజన పథకాలు, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, మౌలిక సదుపాయాల కోసం కొంత ప్రయత్నం ప్రతి సంవత్సరం జరుగుతున్నప్పటికీ కూడా, విద్యారంగంలో గుణాత్మకమైన మార్పు నేటికీ కనిపించడం లేదు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాలవరకు తీవ్రమైన అధ్యాపకుల కొరతతో విద్యావ్యవస్థ పూర్తిగా గాడి తప్పిపోయింది. 2665 పాఠశాలలను అభివృద్ధి చేయడానికిగాను 7289.54 కోట్లు నిధులు కేటాయింపు జరిగివిద్యుత్, త్రాగునీరు మరుగుదొడ్లు లాంటివైన కొంత పురోగతి సాధించినా, వాటిని పూర్తిగా పరిష్కరించలేదు. గత రెండు దశాబ్దాలుగా రకరకాల కారణాలు, సమస్యలతో విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోవడంతో విద్యార్థులభవిష్యత్తు చీకటిమయం అయిపోతుంది. విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల నియామకాల కోసం ఉమ్మడి బోర్డును ప్రకటించి ఖాళీలను భర్తీ చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించి, దానిని పూర్తి చేయక వెళ్లిపోయింది. నేటి అధికారులున్న ప్రభుత్వం ఆ దిశగానే ఆలోచనలు చేస్తున్నట్టు అనిపించినా, ఆచరణలో ఆమడ దూరంలో ఉండటం విచారకరం. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్‌లో తెలంగాణ విద్యా కమిషన్ రెండేళ్ల కాలానికి ఏర్పాటు చేయడం జరిగింది. విద్యారంగం లో సంస్కరణలు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కమి షన్ పనిచేస్తుందని పేర్కొన్నప్పటికీ, నేటికీ ఆ కమిషన్కు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కానీ, పూర్తిస్థాయి అధికా రులు కానీ




లేకపోవడంతో ఆశించిన మేరకు పురోగతి సాధించలేదు. తెలంగాణ రాష్ట్రఅభివృద్ధిలో మానవ వనరులపాత్ర చాలా కీలకమైనది. రాబోతున్న ఆర్థిక సంవత్సర బడ్జెట్లో విద్యా కమిషన్‌కి భారీగా నిధులు సమకూర్చి, అధ్యాపకుల నియామకాల బాధ్యతను కూడా విద్యాకమిషన్‌కి అప్పగించి, గుణాత్మకమైన మార్పుకు శ్రీకా రం చుట్టవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలు కనీసం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రీయ విద్యాలయాలు (కె.వి), నవోదయ పాఠశాలలతో పోటీపడే విధంగా సమూల మార్పులు చేయవలసిన అవసరంఉంది. అదే విధంగా కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఐఐటీలు, ఐఎఎం సెంట్రల్ యూనివర్సిటీలతో పోటీపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలలో సరికొత్త కోర్సులతో పాటు, ఖాళీగా ఉన్న అధ్యాపకుల ఉపాధ్యాయేతర సిబ్బందిని తక్షణంపూర్తి చేయాల్సిన బాధ్యత ఉంది. దాదాపుగా రెండు సంవత్సరా లుగా కనీస నిధులకు నోచుకోని ఈ రంగానికి, పెద్ద ఎత్తున నిధులను సమకూర్చి రాష్ట్రయువత భవిష్యత్తును కాపాడ డమే కాకుండా, ఆర్థిక అభివృద్ధిలో దేశంలోనే ముందు వరు సలో ఉండడానికి కృషి చేయాలి. కాబట్టి ఇప్పటికే డిగ్రీలు పొందినటువంటి విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడం కోసం స్కిల్ యూనివర్సిటీకి నిధులతోపాటు అవసరమైన సిబ్బందిని ఏర్పాటుచేసి శిక్షణ కార్యక్రమాలను వేగంగా అమలు చేయాల్సిన తక్షణ అవసరం కూడాఉంది. హైదరాబాదు నగరంలో అమీర్పేట్‌కి అమీర్పేట్ యూనివర్సిటీగా పేరు ఉంది. ఎందుకంటే అక్కడ ఎంతోమంది సాఫ్ట్‌వేరు కోర్సులను మార్కెట్ కనుగుణంగా నేర్చుకొని దేశంలోనే కాదు వివిధ దేశాల్లో ఉపాధి పొందడం జరిగింది. అక్కడికెళ్లి హాస్టల్లో ఉండి, కోచింగ్ ఫీజుకట్టలేని పేద మధ్యతరగతి ప్రజలందరికీ కూడా స్కిల్ యూనివర్సిటీ ప్రత్యామ్నాయంగా ఎదిగి, నిరుద్యోగ యువకులందరికికూడా మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించాల్సినటువంటి బాధ్యత ఈ ప్రభుత్వం పైనఉంది.కాబట్టి రాబోయే బడ్జెట్లో నైనా విద్యారంగానికి 15శాతం నిధులనుకేటాయించి, విద్యా కమిషన్లను మరింత బలోపేతం చేసి, విద్యావ్యవస్థను గాడిలో పెట్టాల్సిన

# పరువు హత్యల కట్టడికి సంస్కరణలు అవసరం

కిరణ్ ఫిషర్

ప్రపంచ దేశాలలో మన భారత దేశం విభిన్నంగా ఉంటుంది. ఇక్కడ వివిధ రకాల కులాలు, మతాలు, వర్ణాలు ఉంటాయి. అయితే భారత దేశంలో అనాదిగా ఒక పెద్ద కులం ఇంకో కులాన్ని తక్కువగా చూడటం మనం చూస్తుంటాము, అది అందరికీ తెలిసిన విషయమే! అయితే గత ఆరేళ్ల క్రితం పరువు హత్యపేరుతో ప్రణయ్ అనే అబ్బాయి ఒక ఎక్కువ కులం అమ్మాయిని పెళ్లి చేసుకున్న కారణంగా అమ్మాయి వాళ్ల తండ్రి జీర్ణించుకోలేకపోయాడు, సూపరి ఇచ్చి మరీ వేరే రాష్ట్రం నుంచి మనుషులను తీసుకువచ్చి చంపించాడు. ఈ నెల10 తారీఖున నల్గొండ జిల్లా కోర్టు వాళ్లకు శిక్షలు విధించడం జరిగింది. ఈ తీర్పులో బాధితులకు న్యాయం జరిగినట్టే అని సమాజం భావిస్తుంది! అసలు శిక్షలు విధిస్తే న్యాయం అందుతుందా! సమాజంలో దీని ద్వారా మార్పు వస్తుందా! పరువు హత్య సమాజంలో సామాజిక రుగ్మతగా చెప్పవచ్చు. ఇది ఒక కుటుంబంలో వ్యక్తి, ఆ కుటుంబ సభ్యులకు మచ్చ తెచ్చిన, పరువు పోగొట్టిన వాళ్ల బంధువులు గాని, కుటుంబ సభ్యులు కానివారిని చంపిచడం కానీ చంపడం కానీ చేసినట్లయితే అది పరువు హత్యగా చెప్పవచ్చు. ఇది ఎన్నో ఏళ్లుగా మన దేశంలో కొనసాగుతుంది. ఇది సామాజిక, మత, కుల, వారి కుటుంబ పరువులపై ఆధారపడి ఉన్నది, నేటికీ హత్యలు జరుగుతూనే ఉన్నాయి. పరువు హత్యలు ముఖ్యంగా కులాంతర పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు వంటి వల్లనే జరుగుతున్నాయి. దేశంలో నేషనల్ క్రైమ్ బ్యూరో డేటా ప్రకారం 2019 - 2020లో 25 హత్యలు, 2021 లో 33 హత్యలు నమోదు అయ్యాయి. ఇంకా వెలుగులోకి రానివి చాలనేఉన్నాయి. వాస్తవానికి పరువు హత్యలు జరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అందులో ఒకటి కుల వ్యసం. మన దేశంలో ఎన్నో కులాలు దొంతరులుగా ఉన్నాయి. ఒక కులం ఇంకో కులానికి చెందినవారితో పెళ్లిళ్లు చేయరు. వారి వారి కులాలలో మాత్రమే పెళ్లిళ్ల చేసుకోవడం జరుగుతుంది. అయితే మారుతున్న కాలానికి ఎంతో మంది కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు. దాని ద్వారా కూడా హత్యలు జరుగుతూనే ఉన్నాయి. నిజానికి నేటికీ అమ్మాయిల ఒప్పందం లేకుండా ఆమె హక్కును లెక్క చేయకుండా వాళ్ల కుటుంబ సభ్యుల పరువుపైనే ఇంకా పెళ్లిళ్లుజరుగుతున్నాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నిజానికి కొన్ని డామినెంట్ కులాలు కింది కులాల వాళ్ళు పెద్ద కులం వాళ్ళని పెళ్లి చేసుకుంటే అది జీర్ణించుకోలేక కొన్ని రకాల నేరాలు చేయ



డం మనం చూస్తున్నాము. అందులో చంపే వరకు అయిన వెనుకకు వెళ్లే ప్రసక్తే లేకుండా ఉంటారు. అంటే వాళ్ళ కుల నియమాలకు భంగం వాటిల్లటం ద్వారా ఇలా జరుగుతున్నాయి. ఉదాహరణకు నార్త్ ఇండియాలో జరిగే "కాప్ పంచాయతీ'లుగా చెప్పవచ్చు. సోషల్ స్టేటస్ కూడా ఒక కారణంగా ఉంది. పరువు హత్యను మర్డర్‌గా పరిగణించడం జరుగుతుంది.సెక్షన్ 299, 304 ఇండియన్ పీనల్ కోడ్ (ఇప్పుడు బిఎన్ఎస్ సెక్షన్ 100, 101,103,104,106) వివరించడం జరుగుతుంది. ఐపిసి 307 కూడా అటెమ్ట్ మర్డర్ కూడా 10 ఏళ్ల వరకు శిక్ష విధించడం జరుగుతున్నది.ఐపీసీ 34,35 కూడా వివరించడం జరిగింది. అయితే లా కమిషను 242 (2012) రిపోర్ట్ కూడా పూర్తిగా చెప్పింది. లతా సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ 2006 కేసులోపరువు హత్యలపై సుప్రీం కోర్టు పూర్తి స్థాయిలో ఖండించింది. కులాంతర వివాహం చేసుకున్నవారికి పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలి అని, పెళ్లి చేసుకున్న వాళ్లను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్రమైన శిక్షలు ఉంటాయని చెప్పింది. మరో కేసులోకూడా స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ వర్సెస్ కృష్ణ మాస్టర్ కేసు 2010 లో కూడా పరువు హత్యలు చేసిన వారికి జీవిత ఖైదు విధించడం జరిగింది. శక్తి వాహిని కేసు 2018లో సుప్రీం కోర్టు తేల్చి చెప్పేసింది పరువు హత్యలు ప్రాథమిక హక్కులను భంగం కలిగిస్తుందని, వీటిపై బలమైన శిక్షలుఅమలు చేయాలని చెప్పింది. ఇందుకు ముందుగా సమాజంమారాలి. కులం, మతం, ప్రాంతం, లింగం, అసమానతలపై ఇతరులను దూషించడం వంటివి చేయకూడదు. సమాజంలో రోజు రోజు మారుతున్న కాలానికి ఇంకా కులం ఆచారం పరువు వంటివి పట్టుకొని వేలాడొద్దు. చట్టం ముందు అందరూ సమానులే అనే భావన రావాలి. మనిషికి విలువ ఉండాలి. పరువు హత్యల వల్ల రెండు కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉంటాయి. దాని ద్వారా కుటుంబ సభ్యులు ఎంతో మానసిక వేదనకు గురి అవుతారు. సమాజంలో సామాజిక మార్పు అవసరం. అదేవిధంగా చట్టాలు కూడా బలంగా చేయాలి. శిక్షలు వెంటనే విధించాలి. ముందస్తుగా కులాంతర వివాహం చేసుకున్న వారికి రక్షణ ప్రభుత్వం కల్పించాలి. జీవించే హక్కుకు భంగం కలగకుండా చూడాలి. గొప్పగొప్ప వాళ్లు పరువు హత్యలకు పాల్పడితే రాజకీయంగా వారిని పోటీచేసే అర్హత నుండి తీసేయాలి. కులం ఆధారంగా ఉన్నచట్టాలను ఇంకా కఠినతరం చేయాలి. చట్టాలను కూడా నిర్వీర్యం చేయకుండా,దానిని మంచికేవాడాలి. ప్రత్యేక వివాహ చట్టం 1954 రిజిస్ట్రేషన్ కూడా ఒక నెల నుండి ఒక వారానికి తగ్గించేవిధంగా సంస్కరణచేయాలి. అదేవిధంగా పెళ్లిచేసుకున్న వారికి పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలి.అటు ప్రభుత్వం ఇటు సమాజం పరువు హత్యను ఖండించాలి. మెరుగైన సమాజం కోసం వెతకాలి!

## ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన గవర్నర్ ప్రసంగం: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, మార్చి 11 ,ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి, పురోగతిపై ప్రజల నమ్మకాన్ని గవర్నర్ ప్రసంగం మరింత బలోపేతం చేసిందని దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రాష్ట్రప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అంకిత భావంతో కృషి చేస్తోందన్నారు. పేద ప్రజలకు సేవలు అం దించేందుకు మేమంతా నిబద్ధతతో పనిచేస్తున్నా మన్నారు. తెలంగాణ గవర్నర్ ప్రసంగంలో నా సహచర మంత్రివర్గ సభ్యులు, ఎంఎల్‌ఏలతో కలసి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ఒబిసిలకు మోడీతోనే న్యాయం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** ఒబిసిలకు ప్రధాని నరేంద్ర మోడీతోనే న్యాయం జరగుతుందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపిఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు బుధవారం ఏపీ భవన్ అంబేద్కర్ ఆడిటోరి



బుధవారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, వద్దిరాజు రవిచంద్ర, భరత్‌కుమార్ తదితరులు

యంలో ఓబిసి డిమాండ్లపై బీసీ మేధావుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి 8 మంది పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంఓబీసీల మీద దృష్టి సారించిందని, పార్లమెంటులో బి.సి బిల్లు ప్రవేశపెట్టి, 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ నేడు తెలంగాణలో జరుగుతున్న బిసి ఉద్యమం భారత దేశంలోనే మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందని, అన్ని పార్టీలు బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని పోటీ పడటం శుభ పరిణామమన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పార్లమెంట్లో బీసీ బిల్లులకు మద్దతు కూడగడతామని తెలిపారు. కర్నూలు ఎంపి నాగరాజు మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు దక్కినప్పుడు మాత్రమే నిజమైన స్వతంత్రం వచ్చినట్లు పేర్కొన్నారు.

విజయనగరం ఎంపీ అప్పల నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో ఓ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాల్సిన ఆవ శ్యకత గురించి వివరించారు. తెలంగాణ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లా డుతూ బీసీ బిల్లుకు ఇది అనువైన సమయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పితాని ప్రసాద్, రాజ్‌కుమార్,శ్రీనివాసరావు,భూపేసాగర్, విపుల్, భోగి రమణ, శశిభార్గవి, బొమ్మని కోటేశ్వరరావు, రాజశేఖర్,సుభాష్ యాదవ్, శ్రీనివాస్, వివిధ బీసీసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.




ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావుతో కలిసి స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న బిసిసిఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు

## ఉప్పల్ స్టేడియానికి కొత్త రూపు

### రూ.5 కోట్ల వ్యయంతో ఆధునీకరణ పనులు

**హైదరాబాద్,మార్చి 12,ప్రభాతవార్త:** ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు ప్రకటించారు. బుధవారం బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులతో కలిసి మైదానం మొత్తం జగన్ మోహన్ రావు పరిశీలించారు. మరో పది రోజుల్లో తొలి ఐపీఎల్ మ్యాచ్ జరగనుండడంతో పనుల్లో వేగం పెంచాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. స్టేడియం మొత్తం రంగులు వేస్తున్నామని, నార్త్ స్టాండ్స్‌లో కొత్త రెస్ట్ రూమ్స్ నిర్మిస్తున్నామని, క్రికెటర్ల డ్రెస్సింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో ఏసీలు, టైల్స్ మారుస్తున్నామని చెప్పారు. స్టేడియంకు కొత్త రూపు ఇచ్చేందుకు హెచ్‌సీఏ నుంచి సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని, సీఎస్ఆర్ పథకం కింద ఎస్ఆర్‌హెచ్ కూడా సహకారం అందిస్తుందని జగన్ మోహన్ రావు తెలిపారు. జగన్ మోహన్ రావుతో పాటు బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం నుంచి శరవానణ్, రోహిత్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు.




బుధవారం ఓయులోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన సదుస్సులో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

## చదువుతోనే ఏదైనా సాధ్యం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 12 ,ప్రభాతవార్త :** చదువుతోనే ఏదైనా సాధ్యం అవుతుందని పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ఓయులోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన మహిళా సాధికారత సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసి గూడెం నుంచి వచ్చిన నేను హాస్టల్ నుంచి అడవికి, అడవి నుంచి జనజీవన స్రవంతిలోకి వచ్చాను అని తెలిపారు. చిన్న చిన్న జీతభత్యాలతో ఉన్నదాంట్లో కొంత సమాజం కోసం వెచ్చించి ప్రజాసేవ చేసినట్లు ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా విద్యను మాత్రం ఆపలేదన్నారు. గొప్ప గొప్ప నేతలు ఎంతో మంది ఈ యూనివర్శిటీ విద్యార్థులే అని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రజాసమస్యల పట్ల అవగాహన పెంచుకుని పోరాటాలు చేయాలన్నారు. టిడిపి తరపున పోటీ చేసిన ఓడిపోయినప్పటికి ప్రజా సమస్యలపై పోరాటాం చేయకుండా ఉండలేదన్నారు. పోయిన చోటే వెతుక్కోవాలి అన్న చందంగా మళ్ళీ పోటీ చేసి ఎంఎల్‌ఏగా ఎన్నికయినట్లు తెలిపారు. కరోనా సమయంలో తాను చేసిన సేవలకు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు.

## బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా సీతాదయాకర్

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్, సభ్యుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. కమిషన్ చైర్ పర్సన్‌గా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతా దయాకరెడ్డి పేరును సీఎం రేవంత్‌రెడ్డి దాదాపుగా ఖరారు చేశారని తెలుస్తున్నది. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఏర్పాటుపై ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో, కమిటీ సభ్యులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 450 అప్లికేషన్లు రాగా, ఇప్పటికే వాటి పరిశీలన ప్రక్రియ పూర్తయినట్లు తెలియవచ్చింది. ఈ దరఖాస్తుల్లో అనుభవం లేని పలువురి దరఖాస్తులను తిరస్కరించారు. నోటిఫికేషన్‌లో బాలల హక్కుల పరిరక్షణలో కనీసం ఏడేండ్ల అనుభవం ఉండాలన్న షరతు విధించారు. దానికి తగ్గట్లుగా లేని వారందరినీ ఇంటర్వ్యూకు కూడా ఆహ్వానించలేదని వెల్లడవుతోంది. అర్హులైన వారిలో కొందరిని ఇప్పటికే ఇంటర్వ్యూ చేయగా, మిగిలిన వారిని ఈ నెల 13, 14 తేదీల్లో ఇంటర్వ్యూ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. గత కమిషన్లో సభ్యులుగా పని చేసిన వారు కూడా తాజాగా దరఖాస్తు చేశారు. మరో రెండు, మూడు రోజుల్లోనే కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుల ఎంపిక ప్రక్రియ పూర్తి కానుందని సమాచారం.

# సమస్య మనదిగా భావిస్తే పరిష్కారం లభిస్తుంది

### ప్రజావాణి ఫిర్యాదులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి: హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్





బుధవారం ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో జరిగిన చర్చా కార్యక్రమంలో మాట్లాడుతున్న రంగనాథ్

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** ప్రజలు అనేక సమస్యలతో మన వద్దకు వస్తుంటారని వాటిని పరిష్కరించడం మన బాధ్యతగా ప్రభుత్వ ఉద్యోగులు మరీ ముఖ్యంగా అధికారులు భావించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈమేరకు బుధవారం పౌర కేంద్రీకృత పాలనలో ప్రజావాణి, ప్రజాపాలన పాత్ర అనే అంశంపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ)లో జరిగిన ఒక్కరోజు చర్చా కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం ప్రజావాణి వేదికగా నిలుస్తుందని సత్వర న్యా యం జరిగేందుకు దోహదపడడమే కాకుండా ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు అనేక సమస్యలతో వస్తుంటారని వాటిని మన సమస్యగా భావించినప్పుడే సరైన పరిష్కారం చూపగలమన్నారు.

ఇక్కడికి..అక్కడికి వెళ్లు ..ఆ అధికారిని కలువు అని వారిని తిప్పరాదని సూచించారు. అందుకే తాను పని చేసే ప్రతి చోట ప్రజా ఫిర్యాదులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని దీని ద్వారా కింది స్థాయిలో సిబ్బంది ఎలా పని చేస్తున్నారో తెలుసుకునేందుకు వెసులుబాటు లభించిందన్నారు. ప్రజల సమస్యలన్నీ దాదాపు సంప్రదిం పులతో సరైన సూచనలతో పరిష్కారం అవు తాయని కేవలం 20 శాతం మాత్రమే జటి లంగా ఉంటాయన్నారు. సమస్యలు పరిష్కారం కానప్పుడే ప్రజలు తీవ్రంగా పరిగణిస్తారన్నారు. నక్సలిజం వైపు వెళ్లిన కొంతమందితో తాను మాట్లాడినప్పుడు చిన్న కారణాలు చాలా వరకూ కనిపించాయన్నారు. ప్రజల పల్స్ తెలుసు కోడానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని అందుకే ప్రజావాణిని హైడ్రా ఎంతో ప్రతిష్ఠా త్మకంగా తీసుకుందన్నారు. ప్రతి సోమవారం ఓ ముఖ్యమైన కార్యక్రమంగా భావించి ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

హైడ్రా చర్యలవల్ల ప్రతి ఒక్కరికీ చెరువు ఎఫ్‌టీఎల్(ఫుల్‌ట్యాంక్ లెవెల్), బఫర్ ( ఎఫ్‌టీఎల్ పరిధి తర్వాత చెరువును ఆను కుని ఉన్న భూమి) లాంటి అంశాలపై అవగాహన వచ్చింది. ఇప్పుడు ఇల్లు, స్థలం కొనేవారు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల గురించి వాకబు చేసి కొంటున్నారని రంగనాథ్ పేర్కొన్నారు. ఈ సం దర్భంగా హైడ్రా ప్రజావాణి నిర్వహిస్తున్న తీరును, పరిష్కారం చేసిన అంశాలను, ప్రజలకు కలిగే మేలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

## వ్యవసాయ అభివృద్ధికి దిశానిర్దేశం

### గవర్నర్ ప్రసంగంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ప్రసంగం దిశా నిర్దేశం చేసిందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనియాడారు. గవర్నర్ ప్రసంగం ఆసాంతం రాష్ట్రంలో వ్యవసాయ రంగం, నీటిపారుదల రంగం రాష్ట్రంలో సాదించిన విజయాలను ప్రతిబింబిస్తోందని గవర్నర్‌పై ఉత్తమ్ ప్రశంసలు కురిపించారు. బుధవారం ఉదయం రాష్ట్ర శాసనసభలో గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ యావత్ భారత దేశంలో ముందెన్నడూలేని విధంగా ఏక కాలంలో రెండులక్షల రుణమాఫీ చేయడం ప్రభు త్వం సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు. 25.35 లక్షల మందికి రూ.20,616.89 కోట్ల రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మక మైన సందర్భమన్నారు. ఈ రుణమాఫీ తో రైతులకు ఆర్థిక భద్రత కల్పించినట్లైం దన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ ఆత్మీయ రైతుభరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరాకు 12000కు పెంచి ఆధునిక సాంకేతిక పద్ధతులను రైతులు వినియోగించుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అంతే గాకుండా 566 రైతు వేదికలను ఆధునికరించి ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థతో రైతులతో నేరుగా మాట్లాడేలా రైతునేస్తం డిజిటల్ వేదికను రూపొందించిందన్న విషయాన్ని గవర్నర్ ప్రస్తావించడం వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలకు అద్దం పడుతుందని తెలిపారు. అన్నింటికి మించి యవత్ భారతదేశానికే అన్నం పెట్టే రాష్ట్రంగా రికార్డు స్థాయిలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సంవత్సరం వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలను గవర్నర్ తన ప్రసంగంలో ఉటంకించదాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించిన కార్యక్రమాలు తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర రూపకల్పనని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## అణగారిన వర్గాలను ఎదగకుండా తెలంగాణ కులగణనపై కుట్ర

### ప్రొఫెసర్ కంచె ఐలయ్య

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాస్త్రీయంగా కులగణన చేశారని ఐతే అణగారిన వర్గాలు ఆర్థికంగా సామాజికంగ రాజకీయంగా ఎదగకుండా ఆ కులగణ విశ్వసనీయతై అనుమానాలు తలెత్తేలా ఒక కుట్రతో దుష్ప్రాచారం చేస్తున్నాని ప్రొఫెసర్ కంచెఐలయ్య ఆవేదన చెందారు. గాంధీభవన్‌లో బుధవారం తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ టిపిసిసి సంయుక్తంగా కులగణల ఆవశ్యకత ఆదివాసి బాధ్యత అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు కంచెఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ కులం పునాదిపై భారత దేశంలో అణిచివేత జరుగుతోందని దీనిని ఎదుర్కొనాలంటే కులగణన తో జనాభా నిర్ధారణ చేస్తే వనరులు పంపిణీకి దోహదం చేస్తుందని అన్నారు.

రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా కుల గణతో సామాజిక సమానత్వం కోసం కృషిచే స్తున్నారని ఇది బిజెపిలాంటి రాజకీయ పార్టీలకు ఇష్టంలేదని అన్నారు. తెలంగాణలోజరిగిన కులగణన దేశంలో అణగారిన వర్గాలలో ఆశలు చిగురించాయని దేశంలో అనేక ప్రాంతాల విశాల ప్రజారాశులు కులగణన డిమాండ్ చేస్తుండటంతో తెలంగాణలో జరిగిన కులగణన విశ్వసనీయతను దెబ్బతీయాలనే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. బిసిలు, ఎస్సీలు,ఎస్టీలు ఇలాంటివారి వలలో పడకుండా వుండాలని సూచించారు. బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇలాంటి సెమినార్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేష కుమార్‌గౌడ్ సూచన మేరకు ఈ సదస్స గాంధీ భవన్‌లో నిర్వహించారని తెలిపారు. ఈనెల 17,18,19 తేదిల్లో ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ట్రైబల్‌ట్రైనింగ్ క్యాంప్ వికరాబాద్‌లో ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపి పోరిక బలరామ్ నాయక్ గణేష్‌నాయక్, సుభాస్‌నాయక్, లింగం నాయక్ శ్రీనునాయక్, శివనాయక్ అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైఫల్యాలకు కారకుడు కెసిఆర్

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** తెలంగాణలో అన్ని రకాల వైఫల్యాలకు కారణం కెసిఆర్ ఆయన రాష్ట్రంను అన్ని విధాలుగా నాశనం చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకిదయాకర్ ఆరోపించారు. బుధవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి కాకపోతే తెలంగాణ రాష్ట్రం పరిస్థితి ఇలా ఉండేది కాకపోయేదని అన్నారు. మేం అధికారంలోకి వచ్చి 15నెలలు మాత్రమే అని ఆయన గుర్తుచేశారు. ఇవ్వని హామిలు కూడా నెరవేర్చామని ఆయన మాట్లాడుతున్నారని ఇచ్చిన హామిలను గాలికి ఒదిలేశారని అద్దంకి దయాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ తేవాలనే ఆలోచన మీకు రాలేదని ఆయన దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ నాన్చినారని అన్నారు. మందకృష్ణమాదిగను జైలుకు పంపారని ఆరోపించారు. ఆరుగ్యారెంటీలలో ఐదు అమలు చేశామని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో రేవంత్‌ను బూతులు తిట్టించి ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని చూపాలనుకుంటున్నారని ఆయన విమర్శించారు. మీపార్టీ పేరులో తెలంగాణ తొలగించుకొని తెలంగాణ అస్థిత్వం కోసం ఏ ముఖంపెట్టకొని మాట్లాడుతున్నారని నిలదీశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్,తెలంగాణ అభివృద్ధిచేసేది కాంగ్రెస్ అని ఆయన స్పష్టం చేశారు.

## హోలీ పండుగ రోజు మద్యం షాప్‌లు బంద్

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**హైదరాబాద్, మార్చి 12 ,ప్రభాతవార్త :** నగరంలోని మద్యం ప్రియులకు మరో బ్యాడ్ న్యూస్. ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్.. బీర్ల ధరలు పెంచి మందుబాబులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినా సరే మందుబాబులు వెనక్కి తగ్గకుండా.. వేసవి రాకముందే బీర్లు తెగ తాగేస్తూ డిమాండ్ పెంచేస్తూ.. రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచేందుకు శాయాశక్తులా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. పోలీస్ శాఖ బ్యాడ్ న్యూస్ వినిపించింది. శుక్రవారం (ఈ నెల 14న) మద్యం దుకాణాలు మూసివేయాలని పోలీస్ శాఖ ఆదేశించింది. 14వ తేదీన హోలీ పండుగ సందర్భంగా.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పండుగ నేపథ్యంలో..14వ తేదీన ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులన్ని బంద్ చేయాలని పోలీసులు ఆదేశించారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు పలు కీలక సూచనలు, హెచ్చరికలు కూడా చేశారు. హోలీ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా.. సమాజంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా మద్యం దుకాణాలు మూసేయాలని వైన్స్ నిర్వాహకులకు పోలీస్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## గాంధీభవన్‌లో కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఆయన గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఫ్లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునే విధంగా ప్రసంగం ఉంటుందని భావించామని కాని ఇది గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదన్నారు. గవర్నర్ నోటి వెంట ఒకటి కాదు రెండు కాదు చాలా అబద్ధాలు చెప్పించారున్నారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై తాము బాధపడుతున్నామని కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ స్థాయిని దిగదార్చిందన్న కెటిఆర్ రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నయని ఇప్పటికే 480 పైచిలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కనీసం ఒక మాట కూడా రైతులకు ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి రాలేదన్నారు. రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదని దీనిపై పోయిన శాసనసభలో స్వేతపత్రం విడుదల చేయాలన్నారు. సెక్రటేరియట్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లిని, భయట ఏర్పాటు చేసిన రాహుల్‌గాంధీ తండ్రి విగ్రహాన్ని మూడెళ్ల తర్వాత మూటగట్టి గాంధీభవన్‌కు పంపిస్తామని కెటిఆర్ విమర్శించారు.

**కులగణన పేరుతో బిసిలను అవమానించారు..**

బీసీలను కులగణన పేరుతో బిసిలను వంచించి , అవమానించిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. ఈమాట తాము అనడం లేదని.. ఓ

## అసెంబ్లీ మీడియా పాయింట్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అన్నారని అందుకు ఆయనను సస్పెండ్ చేశారన్నారు. "మీరు బీసీల సంఖ్య ఎలా తగ్గిస్తారు? కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సమగ్ర కుటుంబ సర్వేలో ఆనాడు 56శాతం ఉన్న బీసీలు.. ఈనాడు 46శాతం ఎట్ల అవుతారని ప్రశ్నిస్తే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇవాళ మేం అనడం లేదు కదా? రాష్ట్రంలో ఒక్క బీసీ సంక్షేమ సంఘం మీ లెక్కలు సరైనవని అంటుందా? ఒక్క బీసీ బిడ్డ మీ లెక్కతో ఏకీభవిస్తున్నడా? మీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలైనా ఏకీభవించే పరిస్థితి ఉందా? అంటూ కెటిఆర్ ప్రశ్నించారు.

### గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ వ్యాఖ్యలు శోచనీయం

#### తెలంగాణ తల్లి,రాజీవ్ విగ్రహాలను టచ్‌చేసి చూడు మేమేంటో చూపిస్తాం

టిపిసిసి అధ్యక్షుడఉ మహేష్‌కుమాగౌడ్



గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్ ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడారని కేటీఆర్ వ్యాఖ్యలు శోచనీయమని టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. ఈమేరకు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి, రాజీవ్ గాంధీ విగ్రహాలను టచ్ చేసి చూడండి కేటీఆర్ తామేంటో చూపిస్తామని కాంగ్రెస్ కార్యకర్తలు మిమ్మల్ని బట్టలూడదీసి కొడతారని విమర్శించారు. బిఆర్ఎస్ హయంలో అప్పటి గవర్నర్ తమిళిసైని అవమాన పరిచే విదంగా వ్యవహిరించాని ఇప్పుడు అలానే చేస్తున్నారని ఇంకా వీరి అహంకారం తగ్గలేదన్నారు. గవర్నర్‌కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి నీ చూసి కేటీఆర్ ఓర్వలేక దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నా రన్నారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ప్రభు త్వంలో పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతిబిం బిస్తుందన్నారు. చారిత్రాత్మక కుల సర్వేలో పాల్గొనని కేటీఆర్‌కు సర్వేపై మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన కేటీఆర్ కు బుద్ధి రాలేదని యువతను మత్తు బానిసలు చేసిన ఘనత బిఆర్ ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అధికారం పోయిన కేటీఆర్‌లో ఇసుమంతైనా అహంకారం తగ్గలేదని క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలుస్తుందన్నారు. కులగణనలో తప్పుడు లెక్కలు చెబుతున్నామని అంటున్న మీరు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎందుకు బయటపెట్టలేదో చెప్పాలన్నారు. కేసిఆర్ ఇప్పటికైనా ప్రతి పక్షనేతగా అసెంబ్లీకి రావడాన్ని స్వాగతిస్తున్నామని చారిత్రాత్మక నిర్ణయాలైన కుల గణన ,ఎస్సీ వర్గీకరణ చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడానికి సిగ్గుపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని మీరు చేసిన అప్పులకే వడ్డీలు చెల్లించడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందని కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటామని మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

### కెసిఆర్ అసెంబ్లీకి రావడం.. కెటిఆర్‌కు ఇష్టంలేదేమో?

#### ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ అసెంబ్లీకి రావడం ఆయన కొడుకు కేటీఆర్ ఇష్టం లేదేమోనని ఆయన రాకపోతే అసెంబ్లీలో తానే బీఆర్ఎస్ బాస్ అని ఫీలవుతున్నారుఅంటూ ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే కుట్ర చేశారని విమర్శించారు. ఇష్టానుసారంగా అసెంబ్లీలో ప్రవర్తిస్తున్నారని, తెలంగాణ సమాజం అసహ్యించుకునే విధంగా బీఆర్ఎస్ తీరు ఉందన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని అగౌరవపరచడం మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రోజు అసెంబ్లీకి ప్రతిపక్ష నేత అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. లిక్కర్ రాణి, కమీషన్ల కాకతీయ, కమీషన్ల కాళేశ్వరం అని మేమూ అనగలమని కౌంటర్ ఇచ్చారు. వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల ప్రవర్తనలో మార్పు లేదని, అభివృద్ధిపై చర్చకు రాకుండా యూ ట్యూబ్ ఛానళ్ళు పెట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేసి అస్తవ్యస్తం చేసి 20 ఏండ్లు వెనక్కి పంపారని అన్నారు.

రాష్ట్రంలో ఈనాటి పరిస్థితులకు కారణం మీరనేనని, వరంగల్ కు పదేళ్ళలో మీరు చేసింది శూన్యమన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని ప్రాంతీయతత్వం, కులతత్వం మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. విభజన హామీలు ఏం తెచ్చారో పదేళ్ళలో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### అన్నీ అబద్దాలే చెప్పించారు

#### బిజెపి ఎమ్మెల్యేలు పాయల్‌శంకర్, దన్‌పాల్ సూర్యనారాయణ, రామారావు పటేల్

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్‌తో అన్నీ అబద్ధాలు చెప్పించిందని బిజెపి ఎమ్మెల్యేలు పాయల్‌శంకర్, దన్‌పాల్ సూర్యనారాయణ, రామారావు పటేల్‌లే విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ చేయని రైతు రుణ మాఫీ చేసినట్లు అబద్ధాలు చెప్పించారన్నారు. మహిళా సోదరీమణులను కోటీశ్వరులను చేశామని అబద్ధాలు చెప్పించారన్నారు. 317 జి.ఓతో ఉద్యోగులు బాధపడుతున్నారని దానిపై స్పష్టత లేదన్నారు. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు కన్నీరు కారుస్తుంటే చేయని పనులు చేసినట్టు బద్ధాలు చెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో తమ పార్టీ ప్రభుత్వాన్ని



తప్పకుండా ప్రశ్నిస్తుందన్నారు. తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగ భృతి ఎంత మందికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం తప్ప వీళ్ల చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రలో కలగంటుంది తప్ప పథకాలు, ఇచ్చిన హామీల అమలు

ఆట

# టీమిండియాకు సవాళ్లు

## పునర్నిర్మాణంపై దృష్టి.. టెస్ట్ జట్టులో మార్పులు

## ప్రధాన కోచ్ గంభీర్‌కు ఇప్పుడే అసలు పరీక్ష



**న్యూఢిల్లీ:** రాబోయే రెండేళ్లలో భారత క్రికెట్‌లో కీలక మార్పులు జరగనున్నాయి. ఇదే సమయంలో మూడు అతి పెద్ద సవాళ్లు కూడా ఎదుర్కోవాల్సి రానుంది. ఈ నేపథ్యంలో గంభీర్‌కు అసలు ఆట ఇప్పుడే మొదలైంది. గతేడాది జులైలో రాహుల్ ద్రవిడ్ రిటైర్ అయ్యాక గంభీర్ ప్రధానకోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఈ ఎనిమిది నెలల్లో ఛాంపియన్స్ ట్రోఫీ వంటి అద్భుత విజయాలతో పాటు,6ఘోరమైన టెస్ట్ ఓటములు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు కోచ్‌గా గంభీర్ మొదటి దశ ముగిసింది. గంభీర్‌కి నిజమైన పరీక్ష ఇప్పుడే ప్రారంభమవుతోంది. ప్రధానంగా ఇంగ్లండ్‌లో రాబోయే టెస్ట్‌సిరీస్,భారత్ శ్రీలంకలో 2026 టీ20 ప్రపంచ కప్, దక్షిణాఫ్రికాలో 2027 వన్డే ప్రపంచ కప్‌కు సంబంధించి కీలక మార్పులు, నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గంభీర్ ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో బలమైన టి20 జట్టును నిర్మించాడు. ఎటాకింగ్ స్టైల్‌లో జట్టు అద్భుత విజయాలు నమోదు చేస్తోంది. దీంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా లేని లోటు కనిపించడం లేదు. అభిషేక్ శర్మ వంటి కొత్త ప్లేయర్ వెలుగులోకి వచ్చాడు. వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌తో బౌలింగ్ ప్రమాదకరంగా కనిపిస్తోంది. సంజుశాంసన్ ఫామ్ అందుకోవడం కలిసొచ్చే అంశం. రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్‌తో బ్యాటింగ్ డెప్త్ మరింత పెరుగుతుంది. హార్దిక్ పాండ్య, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్, శివమ్ దూబే వంటి ఆల్ రౌండర్లు అదనపు బలంగా ఉన్నారు. అలాగే వన్డే క్రికెట్‌లో సవాళ్లు ఎదురుకానున్నాయి. దీంతో వన్డే జట్టుపై మరింత దృష్టి పెట్టాలి. రోహిత్, కోహ్లీ ప్రస్తుతానికి రిటైర్‌కావడంలేదు. కానీ 2027 నాటికి టీమ్‌ఇండియాకు కొత్త విధానం అవసరం. ఛాంపియన్స్ ట్రోఫీలో గంభీర్ నలుగురు స్పెషలిస్ట్ స్పిన్నర్లపై ఆధారపడి ప్రత్యర్థులను తక్కువ స్కోరుకు పరిమితం చేయగలిగాడు. కానీ దక్షిణాఫ్రికాలో జరిగే వన్డే ప్రపంచ కప్‌లో భారీ స్కోర్‌లు నమోదవుతాయి. 2027 ప్రపంచకప్‌లో ఆడటం గురించి ఇప్పుడే చెప్పలేనని రోహిత్ ఇప్పటికే స్పష్టం చేశాడు. దీంతో గంభీర్ బిసిసిఐ, సెలెక్టర్లను క్లియర్ రోడ్‌మ్యాప్ కోరనున్నాడు. పైగా భారతదేశ తదుపరి కెప్టెన్‌ను ఎంచుకోవడంపై మరో కీలక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. శుభ్‌మాన్ గిల్ బలమైన వన్డే ఆటగాడు, వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ హార్దిక్ పాండ్యాకు నాయకత్వ అనుభవం ఉంది. కోచ్ వ్యూహాలను బాగా అనుసరిస్తాడు. ఆశిశ్ నెహ్రా కోచింగ్‌లో గుజరాత్ టైటాన్స్‌కి టైటిల్ అందించాడు. ఇక గంభీర్ ముందున్న అతిపెద్ద సవాలు టెస్ట్ జట్టును పునర్నిర్మించడం. ఇంగ్లాండ్‌తో కఠిన సిరీస్ రాబోతోంది. రోహిత్, జైస్వాల్, కోహ్లీ, కేఎల్ రాహుల్ ఆడితే? శుభ్‌మాన్ గిల్ పొజిషన్ ఏంటి? స్వింగ్ బౌలింగ్ కీలకమైన సిరీస్‌కు బుమ్రా, షమీ, సిరాజ్ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉంటారా? వంటి అంశాలపై ఫోకస్ చేయాలి. భారత మిడిల్ ఆర్డర్ బలహీనమైన అంశం. కరుణ్ నాయర్‌కు మరో అవకాశం లభిస్తుందా లేదా శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి రావాలా? వంటి కీలక నిర్ణయాలు గంభీర్ ముందున్నాయి.

---

### డబ్ల్యుపిఎల్ చివరి గ్రూప్ మ్యాచ్‌లో..

# ఫలితంలేని 'రాయల్' గెలుపు

## 11 పరుగుల తేడాతో ముంబయి ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో చివరి గ్రూప్ మ్యాచ్‌లో వరుస పరాజయాలతో టోర్నీ నాకౌట్ రేసు నుండి నిష్క్రమించిన రాయల్ ఛాలెంజర్స్ ఎట్టకేలకు గెలిచింది. ముంబై వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 11 పరుగుల తేడాతో బెంగుళూరు గెలుపు సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 199 పరుగుల భారీ స్కోరు సాధించింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన బెంగుళూరు బ్యాటర్లు బ్యాటింగ్ కు స్వర్గధామమైన ఈపిచ్‌పై పరుగుల పండుగ చేసుకున్నారు. ముఖ్యంగా కెప్టెన్ స్మృతి మంధాన ఫ్యాబ్యులస్ ఫిఫ్టీ (37 బంతుల్లో 53, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టచ్ లోకి వచ్చి, ఫామ్‌చాటుకుంది.బౌలర్లలో హీలీ మథ్యూస్‌కు 2వికెట్లుదక్కాయి. అనంతరం ఛేదనలో ముంబై 20 ఓవర్లు ఆడి, కేవలం 9 వికెట్లకు 188 పరుగులకు పరిమితమైంది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ మెరుపు ఫిఫ్టీ (35 బంతుల్లో69,9 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో స్నేహ్ రాణా మూడు వికెట్లతో రాణించింది. ఈ మ్యాచ్‌కు ముందే నాకౌట్ రేసు నుంచి తప్పుకున్న రాయల్ ఛాలెంజర్స్ చివరి లీగ్ మ్యాచ్‌లో ఫ్రీగా ఆడింది. ముఖ్యంగా ఫామ్ కోల్పోయి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న స్మృతి తన బ్యాట్‌కు పదును పెట్టింది. ఆరంభం నుంచే బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. మరో ఓపెనర్ సబ్బినేని మేఘన (13 బంతుల్లో 26, 4 ఫోర్లు, 1 సిక్సర్) తగ్గేదేలే అంటూ దూకుడుగా ఆడింది. వీరిద్దరూ 22 బంతుల్లోనే 41 పరుగులు జోడించి తుఫాన్ ఆరంభాన్నిచ్చారు. ఆ తర్వాత ఎలీస్ పెర్రీ (49 నాటౌట్) కూడా కుదురుగా ఆడటంతో ఆర్సీబీ భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. స్మృతి, పెర్రీ జోడీ మెరుగ్గా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, చకచకా పరుగులు సాధించారు. ఈక్రమంలో 35 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న స్మృతి ఆ తర్వాత ఔటయ్యింది. ఆ తర్వాత వచ్చిన రిచా ఘోష్ (36), జార్జియా వారెహామ్ (31) కూడా దూకుడుగా ఆడటంతో ఆర్సీబీ భారీ స్కోరు సాధించింది. మిగతా బౌలర్లలో అమెలియా కెర్‌కు ఒక వికెట్ దక్కింది. కాగా 200 పరుగుల ఛేజింగ్ చేస్తే, నేరుగా ఫైనల్లోకి వెళతామని సమీకరణం ముందున్న వేళ, ముంబైకి ఓపెనర్లు శుభారంభాన్నివ్వ లేకపోయారు. హీలీ (19), అమెలియా (9) త్వరగా పెవిలియన్ కు చేరారు. ఈ దశలో బ్రంట్ ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగి, ఒత్తిడిని పెంచింది. అయితే మరో ఎండ్‌లో తనకు సహకారం అందించే వారు కరువయ్యారు. కెప్టెన్ హార్మన్ ప్రీత్ (20)తోపాటు మిడిలార్డర్ బ్యాటర్లు విఫలం కావడంతో ముంబైకి ఓటమి తప్పలేదు. చివర్లో సజీవన్ సాజన (23 నాటౌట్) రెండు సిక్సర్లతో ఆశలు రేపినా, ఆమె ఔటవడంతో ముంబై ఆశలు ఆవిరయ్యాయి. మిగతా బౌలర్లలో కిమ్ గార్త్, పెర్రీలకు 2 వికెట్లు, హీథర్ గ్రాహమ్, జార్జియ వారెహమ్‌లకు చెరో వికెట్ లభించింది. స్నేహ్ రాణాకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది.



---







### బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో..

# లక్ష్యసేన్ శుభారంభం

## మాళవిక ముందంజ.. ప్రణయ్ పరాజయం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ తొలి రోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్, మాళవిక బన్సోద్ విజయాలు సాధించి ముందంజవేయగా, హెచ్ఎస్ ప్రణయ్ పరాజయంతో ఇంటిబాట పట్టాడు. బర్మింగ్హామ్‌లో జరిగిన బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీ పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో ప్రపంచ 15వ ర్యాంకర్ లక్ష్యసేన్ 13-21, 21-17, 21-15తో ప్రపంచ 37వ ర్యాంకర్ లి యాంగ్ సు (చైనీస్ తైపీ)పై విజయం సాధించాడు. గంటా 15 నిమిషాల పాటు సాగిన పోరు తొలి గేమ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన లక్ష్యసేన్ హోరా హోరీగా సాగిన రెండో గేమ్‌లో 17-17తో సమంగా ఉన్న సమయంలో చైనీస్ తైపీ షట్లర్ తప్పిదాలతో వరుస పాయింట్లు ఖాతాలో వేసుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్ ఆరంభం నుంచే దూకుడు కనబర్చిన లక్ష్యసేన్. నెట్ గేమ్‌తో ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేసి 11-9తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే పట్టువదలని చైనీస్ తైపీ షట్లర్ 15-15తో స్కోరు సమం చేశాడు. అక్కడి నుంచి విజృంభించిన లక్ష్యసేన్ బలమైన రిటర్న్‌తో చెలరేగి వరుసగా ఆరు పాయింట్లు సాధించి ప్రిక్వార్టరుకు చేరాడు. కాగా మరో మ్యాచ్‌లో ప్రపంచ 29వ ర్యాంకర్ ప్రణయ్ 19-21, 16-21తో ప్రపంచ 17వ ర్యాంకర్ టోమా జూనియర్ పొపోవ్ (ఫ్రాన్స్) చేతిలో పరాజయం పాలయ్యాడు. 53 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రణయ్ వరుస గేమ్‌ల్లో ఓడాడు. కాగా మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ 21-13, 10-21, 21-17తో జియా మిన్ యో (సింగపూర్)పైవిజయం సాధించింది. అలాగే మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో ద్వయం 20-22, 18-21తో చెన్ చెంగ్-సెయి పెయి షాన్ జంట చేతిలో ఓడింది. మిక్స్డ్ డబుల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్య జంట

---

### ఇండియానా ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..

# ప్రిక్వార్టర్స్‌కు యుకీ బాంబ్రీ జోడీ

**న్యూఢిల్లీ:** టెన్నిస్‌లో భారతదేశానికి చెందిన యుకీ భాంబ్రీ మరియు అతని సహచరుడు స్వీడన్‌కు చెందిన ఆండ్రీ గోరాన్సన్ ఇండియన్ వెల్స్ ఓపెన్‌లో పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన పురుషుల డబుల్స్ రెండోరౌండ్‌లో బుధవారం భారత్-స్వీడిష్ ద్వయం పోలాండ్‌కు చెందిన జాన్ జెలిన్స్కి మరియు బెల్జియంకు చెందిన సాండర్ గిల్లెల జోడీని ఓడించింది. ఈ భారత, స్వీడన్ ద్వయం 36, 76 (7/5), 108తో జిలెన్స్‌కి (పోలండ్), సాండర్ గిల్లె (బెల్జియం) జంటను ఓడించింది. మొదటి సెట్‌ను 36 తేడాతో కోల్పోయిన తర్వాత, భాంబ్రీ మరియు గోరాన్సన్ బలమైన పునరాగమనం చేశారు, టై బ్రేకర్‌లో 108 తేడాతో విజయం సాధించి విజయాన్ని ముగించారు. కాగా అంతకుముందు, భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న మరియు అతని క్రొయేషియా భాగస్వామి ఇవాన్ డోడిగ్ టోర్నమెంట్ నుండి త్వరగానే నిష్క్రమించారు. పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లో వారు చెక్ రిపబ్లిక్‌కు చెందిన టోమాస్ మచాక్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన జాక్ డ్రేపర్ చేతిలో 63, 64 తేడాతో ఓడిపోయారు.

# ఐసిసి ర్యాంకింగ్స్‌లో.. దూసుకొచ్చిన రోహిత్



## మెరిసిన కుల్దీప్, జడేజా

**న్యూఢిల్లీ:** ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడోస్థానానికి చేరుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో బ్యాట్‌తో రాణించిన విషయం తెలిసిందే. 76 పరుగులు చేసి టీమిండియా గెలుపులో హిట్‌మ్యాన్ కీలకపాత్ర పోషించాడు. బుధవారం విడుదలైన ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడో స్థానానికి చేరాడు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 784 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సీనియర్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి ఐదోస్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాకింగ్స్ బ్యాటింగ్ విభాగంలో టాప్ 5లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉండడం విశేషం. ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం రెండోస్థానంలో ఉన్నాడు. కాగా బౌలర్లలో టీమిండియా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా సైతం ర్యాంకింగ్స్‌లో మెరిశారు. కుల్దీప్ యాదవ్ రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడో స్థానానికి చేరుకున్నాడు. రవీంద్ర జడేజా సైతం మూడు స్థానాలు మెరుగుపరుచుకొని పదో స్థానంలో నిలిచాడు. శ్రీలంకకు బౌలర్ మహిష్ తీక్షణ అగ్రస్థానంలో ఉన్నాడు. అతని ఖాతాలో 680 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రెండో స్థానంలో న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఉండగా, కేశవ్ మహరాజ్ (సౌతాఫ్రికా), బెర్నార్డ్ మార్టినస్ స్కోల్జ్ (నమీబియా), మ్యాట్ హెన్రి (న్యూజిలాండ్), రషిద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), గుడాకేష్ మోటీ (వెస్టిండిస్), షాహిన్ అఫ్రిది (పాకిస్తాన్) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

---

# వాణిజ్యం


# ఈక్విటీ ఫండ్స్‌లో 26% తగ్గిన పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలు ఎదుర్కొంటున్న తరుణంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. జనవరితో పోలిస్తే మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు 79శాతంమేర క్షీణించాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులైతే 26శాతం తగ్గి రూ.29,303 కోట్లకే పరిమితమైంది. జనవరిలో ఈ మొత్తం రూ.39,687 కోట్లుగా ఉంది. ఈ మేరకు భారత మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) ఫిబ్రవరి నెలకు సంబంధించిన గణాంకాలను బుధవారం విడుదల చేసింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో జనవరిలో అత్యధికంగా రూ.1.28లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, ఫిబ్రవరి నెలలో తిరోగమనం కనిపించింది. ఈ కేటగిరీ నుంచి రూ.6,525 కోట్ల మేర పెట్టుబడులు తరలిపోయాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలోని 11 ఫండ్స్‌లో సెక్టోరల్/థీమాటిక్ ఫండ్స్ అత్యధికంగారూ.5,711 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.5,104 కోట్ల ఫండ్స్ తరలివచ్చినట్లు యాంఫీ డేటా పేర్కొంది. డివిడెండ్ ఈల్డ్ ఫండ్స్‌లోకి కనిష్టంగా రూ.68.75కోట్లు మాత్రమే వచ్చాయి. ఫోకస్డ్ ఫండ్స్‌లో మాత్రం కొద్ది మొత్తంలో పెట్టుబడులు పెరిగాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లో పెట్టుబడులు 35 శాతం తగ్గాయి. జనవరిలో రూ.5,720 కోట్లుగా ఉన్న ఈ మొత్తం ఫిబ్రవరిలో రూ.3,722 కోట్లకు చేరింది. మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోనూ 34శాతం క్షీణత నమోదైంది. రూ.5,147 కోట్ల నుంచి రూ.3,406 కోట్లకు తగ్గింది. లిక్విడిటీ ఫండ్స్ మినహా డెట్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీ దాదాపు అన్ని ఫండ్స్ లోనూ ఫిబ్రవరి నెలలో పెట్టుబడులో క్షీణత నమోదైంది. మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ పరిధిలో ఉన్న ఎయుఎం 4శాతం క్షీణించి రూ.64.26 లక్షల కోట్లకు చేరింది. క్రమానుగత పెట్టుబడి విధానంలో పెట్టుబడులు కూడా 2శాతం క్షీణించి మూడు నెలల కనిష్టానికి చేరాయి.జనవరిలో రూ.26,400 కోట్లుగా ఉన్న సిప్ పెట్టుబడులు ఫిబ్రవరిలో రూ.25,999కు తగ్గుముఖం పట్టాయి.



# ఫుడ్ డెలివరీలోకి 'ర్యాపిడో'!

**ముంబై, మార్చి 12:** ఫుడ్ డెలివరీ విభాగం ఊపందుకుంటోంది. నచ్చిన ఆహార పదార్థాలను నిమిషాల్లోనే ఇంటికి తెచ్చి ఇస్తుండడంతో వీటికి ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే ఈ విభాగంలో ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థలైన స్విగ్గీ, జొమాటో రాణిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో ఈ తరహా సేవల్ని అందించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఫుడ్ డెలివరీ విభాగంలో ప్రస్తుతం స్విగ్గీ, జొమాటో రెండు సంస్థలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. దీంతో ఈ విభాగంలో గట్టి పోటీ ఇచ్చేందుకు ర్యాపిడో ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఫుడ్ డెలివరీలు అందించేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. అందులో భాగంగానే పలు రెస్టారెంట్‌ల నిర్వాహకులతో సంస్థ ప్రతినిధులు భేటీ అయినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లలో అమలు చేస్తున్న కమిషన్ విధానాన్ని సవాలు చేసే లక్ష్యంతో వ్యాపార ప్రణాళికపై కసరత్తు చేస్తోంది. 2015లో ర్యాపిడో క్యాబ్ బుకింగ్ సేవల్ని ప్రారంభించింది. దశాబ్దం కంటే తక్కువ సమయంలో దేశంలోని రైడ్ షేరింగ్‌లో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. కంపెనీ ఇప్పటికే తన ద్విచక్ర వాహన సేవలను ఉపయోగించి వ్యక్తిగత రెస్టారెంట్లకు డెలివరీ సేవల్ని అందిస్తోంది. ఇప్పటికే 100 నగరాల్లో ర్యాపిడో సేవల్ని అందిస్తోంది. 2025 నాటికి దేశవ్యాప్తంగా 500 నగరాలకు తన సేవల్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.




# స్టార్ లింక్‌తో జియో డీల్

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎలాన్ మస్క్‌కు చెందిన ఏరోస్పేస్ కంపెనీ స్పేస్ఎక్స్‌తో రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన డిజిటల్ సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ జట్టు కట్టింది. స్పేస్ఎక్స్‌కు పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా ఉన్న స్టార్‌లింక్ సర్వీసెస్, శాటిలైట్ ఆధారిత టెలికం సేవలను అందిస్తోంది. వినియోగదార్లకు అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించే దిశగా ఎయిర్‌టెల్ ఇప్పటికే భాగస్వామ్యం కుదుర్చుకోగా, తాజాగా జియో అదే బాటలో నడిచింది. భారత్‌లోనూ స్టార్‌లింక్‌కు అనుమతులు లభించిన తర్వాత ఈ రెండు సంస్థలు ఆ సేవలను అందుబాటులోకి తేనున్నాయి. ఈ ఒప్పందం గురించి జియో నుంచి ప్రకటన వెలువడింది. అందరికీ బ్రాడ్‌బ్యాంక్ కనెక్టివిటీ అందేలా చూసేందుకు ఈ భాగస్వామ్యం ఒక కీలక అడుగు. జియో బ్రాడ్‌బ్యాండ్ వ్యవస్థతో స్టార్‌లింక్‌ను అనుసంధానించడం ద్వారా మా పరిధిని మరింత విస్తరించనున్నాం. ఈ ఒప్పందం ఎఐ ఆధారిత యుగంలో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ విశ్వసనీయతను పెంచనుంది అని పేర్కొంది. జియో తన రిటైల్ అవుట్‌లెట్లు, ఆన్‌లైన్ వేదికగా స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి తేనుంది. ఈ రెండు కంపెనీలు పరస్పరం తమ ప్రయోజనాలను అందిపుచ్చుకొని ముందుకు సాగనున్నాయని తన ప్రకటనలో పేర్కొంది. ఇక స్టార్‌లింక్‌తో ఒప్పందంపై స్పందించిన ఎయిర్‌టెల్, భారత్‌లోని తమ కస్టమర్లకు స్టార్‌లింక్ సేవలను అందించేందుకు స్పేస్ఎక్స్‌తో కలిసి పనిచేయడం మైలురాయిగా అభివర్ణించింది. అత్యాధునిక శాటిలైట్ కనెక్టివిటీని అందించేందుకు కంపెనీ కట్టుబడి ఉందని తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా ప్రపంచ స్థాయి హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించే అవకాశాలను ఈ కంపెనీలు అన్వేషిస్తాయి. అలాగే స్టార్ లింక్ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ విస్తరణ, నెట్‌వర్క్ సామర్థ్యాల పెంపుపై పని చేస్తుంది.





# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 12:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. అమెరికాలో వృద్ధి నెమ్మదించడం, ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుందనే భయాల నేపథ్యంలో దేశీయ ఐటి స్టాక్స్ బుధవారం అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఇన్ఫోసిస్, టిసిఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అదే సమయంలో హెచ్‌డిఎఫ్‌సి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు యాజమాన్యం నుంచి ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పాదుగొల్పే ప్రకటనలు రావడంతో మంగళవారం భారీగా పతనమైన బ్యాంకు షేర్లు, బుధవారం 5శాతం మేర రాణించాయి. చివరికి సెన్సెక్స్ 72.56 పాయింట్లు నష్టపోయి 74,029.76 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 27.40 పాయింట్లు నష్టపోయి 22,470.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.21గా ఉంది. ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, నెస్లే ఇండియా, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



# ఐపిఒకు 'బోట్' ఆడియో

**ముంబై, మార్చి 12:** గడచిన కొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడుకులతో పతనాన్ని చూస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రస్తుతం ఐపీవోల రాక స్టాక్ మార్కెట్లలో దాదాపుగా నిలిచిపోయింది. అయితే ప్రముఖ ఆడియో బ్రాండ్ బోట్ తన నూతన ఆర్థిక అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోంది. సంస్థ త్వరలోనే సుమారు రూ.2,000 కోట్లు నిధులు సంపాదించేందుకు ఐపీవోను మార్కెట్‌లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. దీని ద్వారా సంస్థ తన వ్యాపార విస్తరణ, ఉత్పత్తి అభివృద్ధి, నూతన మార్కెట్లలో పెరుగుదల ప్రాధాన్యతను పొందగలుగుతుంది. మార్కెట్‌లో తన భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐపీవో సొమ్ము సంస్థకు వృద్ధి, వ్యాపార విస్తరణ, కొత్త ఉత్పత్తుల తయారీ, ఆర్‌అండ్‌డితోపాటు దేశీయఅంతర్జాతీయ మార్కెట్లలో తమ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించేందుకు ఉపయోగపడతాయి. బోట్ 2016లో ప్రధానంగా యువతను టార్గెట్ చేస్తూ మొదలైన భారతీయ ఆడియో బ్రాండ్. ఈ సంస్థ తన వాయిస్ ఉత్పత్తులతో విపరీతమైన ఆదరణ పొందింది. ప్రధానంగా బ్లూటూత్ హెడ్‌ఫోన్లు, ఇయర్‌ఫోన్లు, పోర్టబుల్ స్పీకర్లు, పవర్ బ్యాంకులు వంటి ప్రముఖ ఆడియో ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. తక్కువ ధరలో అధిక నాణ్యతను అందించడం ద్వారా దేశంలో పెద్ద స్థాయి వినియోగదారులను ఆకర్షించింది. స్వదేశీ బ్రాండ్‌గా పుట్టినప్పటికీ ప్రస్తుతం.. ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. యువత, సంగీత ప్రేమికుల మధ్య బోట్ బ్రాండ్ ఒక గుర్తింపును పొందింది. బోట్ ఐపీవోతో బహుళ మార్కెట్ పెట్టుబడులను ఆకర్షించగలదు. ఇండియన్ స్టాక్ మార్కెట్‌లో ఇప్పటికే ఎంతో మంది పెద్ద సంస్థలు ప్రాముఖ్యమైన స్థానాన్ని సంపాదించాయి. బోట్ కూడా ఈ ఐపీవోతో ఇప్పుడు ఒక ప్రధాన చర్చనీయాంశంగా మారింది. సంస్థ ఈ ఐపీవోను 2025లో ప్రారంభించవచ్చని తెలుస్తోంది. ఈ ఐపీవో ద్వారా వచ్చిన నిధులు అనేక వ్యాపార విస్తరణ ప్రణాళికలకు ఉపయోగపడతాయని తెలుస్తోంది. మొట్టమొదటి దశలోనే తన వినియోగదారులకు అనేక ట్రెండ్‌సెట్టింగ్ ఉత్పత్తులను అందించింది. తక్కువ ధరలో ఉన్న ఉత్పత్తులు, అధిక నాణ్యతతో కూడుకున్న వినియోగదారుల అవసరాలను తీర్చింది. ఈక్రమంలోనే బ్రాండ్ తన వినియోగదారులకు హైఫై ఆడియో ఉత్పత్తులను, సమర్థవంతమైన ధరల్లో అందిస్తూ చరిత్ర సృష్టించింది. 2023-24లో బోట్ 60శాతం




# ఎల్ఐసిలో వాటా విక్రయానికి కేంద్రం రెడీ!

**ముంబై, మార్చి 12:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసిలో వాటాను విక్రయించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సంస్థలో 2-3శాతం వాటాను విక్రయించాలని యోచిస్తోంది. 2027 నాటికి పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10శాతానికి చేర్చాలని ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. సెబి నిబంధనల ప్రకారం, 2027 నాటికి ఎల్ఐసి తప్పనిసరిగా పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10 శాతానికి చేర్చాల్సి ఉంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే సంస్థలో 2-3శాతం వాటాను విక్రయించాల్సి ఉంటుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్‌లో సానుకూల పరిస్థితులను బట్టి బీమా సంస్థలో వాటాను విక్రయించేందుకు కేంద్రం భావిస్తోందని తెలిసింది. ఈ వాటా విక్రయాన్ని బహుళ చిన్న విడతలుగా అమలు చేయొచ్చని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. 2022 మే నెలలో ఎల్ఐసి లిస్టింగ్‌కు వచ్చిన విషయం విదితమే. ఎల్ఐసిలో 3.5శాతం వాటాకు సమానమైన రూ.22.13కోట్ల షేర్లనుప్రభుత్వం ఐపిఒ రూపంలో విక్రయించింది. ప్రస్తుతం ప్రభుత్వానికి ఎల్ఐసి 96.5 శాతం వాటా ఉంది. 2-3శాతం వాటా విక్రయం ద్వారా రూ.9,500 కోట్ల నుంచి రూ.14,500 కోట్ల వరకు నిధుల్ని సమకూర్చుకొనే అవకాశం ఉంది. 2024 మే నాటికి ఎల్ఐసి కనీస పబ్లిక్ వాటా 10శాతానికి చేర్చాలని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఆదేశించింది. ఆ తర్వాత ఆ గడువును 2027 మే 16కి పొడిగించింది. ప్రస్తుతం ఎల్ఐసి మార్కెట్ విలువ సుమారు రూ.4.8లక్షల కోట్లుగా ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Superior Printers (P) Ltd. and published at plot No. 4 - 40/1, Alugunoor, Karimnagar-505527, Ph:2223355, 2277034, 35, FAX:2277036 ; Editor : *Damerla Sai Baba, *r esponsible for selection of News under the Pr B Act. r NI No.APTEL/2001/7563.Postal Licence r egd. No. H/KAr /89/12-14